నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
మంగళవారం 22 ఏప్రిల్ 2025





ఒంగోలు ప్రకాశం భవన్ కలెక్టర్ కార్యాలయంలో నేషనల్ హైవే అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, బి.ఎన్.విజయకుమార్, మేయర్ గంగాడ సుజాత, పలువురు అధికారులు పాల్గొన్నారు.

అధునాతన సౌకర్యాలతో నూతన సంక్షేమ

# హాస్టళ్ల నిర్మాణం

## పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, సౌకర్యాల కల్పనపై సీఎం ప్రత్యేక శ్రద్ధ

## మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి వెల్లడి

సూర్యప్రతినిధి, ఒంగోలు



అధునాతన సౌకర్యాలతో నూతన సంక్షేమ హాస్టళ్లు నిర్మించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం వెలగపూడి సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి డోలా సమీక్షా సమావేశం నిర్వహించారు. హాస్టళ్ల మరమ్మతులు, కొత్త హాస్టళ్ల నిర్మాణంపై అధికారులతో చర్చించారు, డిజైన్లు పరిశీలించి చర్చించి పలు డిజైన్లు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ అధునాతన సౌకర్యాలతో హాస్టళ్ల భవనాలు నిర్మించాలి. కొత్తగా నిర్మించే ప్రతి హాస్టల్లో రీడింగ్ రూమ్, జిమ్, ఎయిర్ వెంటిలేషన్ తప్పనిసరిగా ఉండాలి. ఈ ఏడాది నవంబర్ లోపు హాస్టళ్ల నిర్మాణం పూర్తి చేయాలి. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాల కల్పనపై సీఎం ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. పేద విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.ఎం నాయక్, ఏపీ, ఎస్. ఐడిసి ఎండీ దీవెన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఉదయం సచివాలయంలోనే స్వామి కుల ధ్రువీకరణ పత్రాల అప్పీల్లపై హియరింగ్ నిర్వహించారు. తప్పుడు ధ్రువీకరణాలు పత్రాలు జారీ చేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.



# కన్నుల విందుగా శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి రథోత్సవం

8 లో...





## విశ్వ మానవ శ్రేయస్సు కోసం

# అల్లాను ప్రార్ధించండి

## టిడిపి హాయంలోనే ఒంగోలు నగర అభివృద్ధి

## హజ్ యాత్రికుల వ్యాక్సినేషన్‌లో ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: ముస్లీంలకు అత్యంత పవిత్రమైన హజ్ యాత్రకు వెళుతున్న ముస్లీం సోదర, సోదరీమణులు విశ్వమానవ శ్రేయస్సు కోసం అల్లాను ప్రార్ధించాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. సోమవారం నగరంలోని షాదీ ఖానాలో జరిగిన హజ్ యాత్రికుల వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దామచర్ల తో పాటు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ ముస్లీం సంక్షేమం కోసం సామాజిక అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం,

మిగతా 3లో



# మాట ప్రకారమే డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తాం

## అత్యధిక సార్లు డీఎస్సీ విడుదల చేసిన తెలుగుదేశం పార్టీ

## కూటమి హయాంలో ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు సముచిత స్థానం

## మద్యం దుకాణాల వద్ద ఉపాధ్యాయులను కాపలా పెట్టిన పార్టీ వైకాపా

## ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, మేజర్‌న్యూస్: ఎన్నికల హామీల్లో భాగంగా యువతకు ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇప్పటివరకు అత్యధిక సార్లు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన ఘనత కేవలం తెలుగుదేశం పార్టీకి మాత్రమే దక్కుతుందని స్పష్టం చేశారు. సంతమాగులూరు మండల పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి సోమవారం ప్రారంభించారు. సవిటిపాలెం గ్రామంలో రూ. 10 లక్షలతో ఎన్టీఆర్ పార్కును, మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రూ.30 లక్షల ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్ల అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు పేర్కొన్నారు. విద్యాశాఖ నిధులతో పాటు, కొందరు దాతల సాకారంతో



సుమారు రూ. 78.17 లక్షలతో స్థానికంగా ఉన్న పాఠశాలలో 6 తరగతి గదులను ప్రారంభించినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు సముచిత స్థానం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలాగా పెట్టిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.



జగన్మోహన్‌రెడ్డి ఉపాధ్యాయ వృత్తిని అవమానించి ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురి చేసారని పేర్కొన్నారు. సహచర మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ లోని విద్యా వ్యవస్థ సరికొత్త రూపు దిద్దుకుంటుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యా

మిగతా 3లో



# 'మన మిత్ర' అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలి

## క్షేత్రస్థాయిలో 'వాట్సప్ గవర్నెన్స్', 'శక్తి' యాప్‌లపై అవగాహన పెంచాలి: కలెక్టర్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఈనెల 15 నుండి జరుగుచున్న రాష్ట్ర ప్రభుత్వం 'మన మిత్ర' పేరుతో ప్రవేశ పెట్టిన వాట్సప్ గవర్నెన్స్, శక్తి యాప్ అవగాహన కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో పటిష్టంగా జరిగేలా మునిసిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సంబంధిత శాఖల

మిగతా 3లో

సూర్య
www.suryaa.com



## ముగిసిన కుట్టుశిక్షణ తరగతులు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరిలో ప్రారంభించిన మహిళకుట్టు శిక్షణ కేంద్రంలో మొట్టమొదటి బ్యాచ్ లో పది మంది మహిళలు శిక్షణ సోమవారంతో ముగిసిందని బిఎఫ్ సభ్యులు బొలిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బొలిశెట్టి జయబాబు ఆర్థిక సహాయ,సహకారాల తో ఈ శిక్షణ పూర్త యింది అన్నారు. శిక్షణ పొందిన మహిళలకు ధ్రువపత్రాలను బిఎఫ్ ఏ మెంబర్స్ అందజేశారని తెలిపారు.శిక్షణ పొందిన మహిళలు కుట్టు మిషన్ ల ద్వారా ఆర్థికముగా స్వయంసమృద్ధి పొందుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మం లో బీయఫ్ ఏ సెక్రటరీ కె సత్యనారాయణ, ఈ.సి.మెంబర్స్ బి. జయ బాబు, బొలిశెట్టి శ్రీనివాసరావు,డి. ఆదినారాయణ, వి బాబూజీ,పసుపులేటి శివరా మప్రసాద్,ఎం. వెంకట్రావు, మధు, ట్రైనర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల పట్ల అప్రమత్తంగా ఉండాలి - ఎంపిడివో సింగయ్య



అద్దంకి, మేజర్‌న్యూస్: బాల్య వివాహాలపట్ల గ్రామస్థాయిలో పని చేసే ప్రభుత్వ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని, కఠినంగా నిరోధించాలని ఎంపీడీవో బి. సింగయ్య అన్నారు. ఎంపీడీవో ఛాంబర్ వద్ద గ్రామపంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీస్, అంగన్వాడి, ఏఎన్ఎంలతో సమీక్షా సమావేశం సోమవారం నిర్వహించారు. బాల్య వివాహాల వలన కలుగు నష్టాలను కిషోర బాలికల తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే మహిళాసంరక్షణాధికారి దృష్టికి తీసుకురావాలన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే తీసుకునే చర్యలపై ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.

## నేటి నుంచి ఆమరణదీక్ష



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం నుంచి ఆమరణదీక్ష చేపడుతున్నట్లు ఎఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు పి. నాగాంజనేయులు, సిపిఐ రేపల్లె ఏరి యా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ లు తెలిపారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులతో కలసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్మికుల పట్ల అధికారుల వేధింపులు నశించాలి, కార్మికుల సమస్యల పరిష్కరించాలి, మహిళలను వేధింపులకు గురి చేస్తున్న అధికారుల చర్యలు ఖండించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాగాంజనేయులు మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ అనేకసార్లు అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేకపోయిందని ఆరోపించారు. అధికారుల వేధింపులకు తాళలేక కార్మికులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడు తుందని నాగాంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి)నాయకులు సిరిశెట్టి శ్రీనివాసరావు, చొక్కాకుల శివశంకర్, కార్మికులు రామకృష్ణ, వేణు, కుసుమ, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి గుంటూరు జిల్లా బీచ్ కబడ్డీ సెలక్షన్స్

బాపట్ల, మేజర్‌న్యూస్: ఉమ్మడి గుంటూరు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పురుషులు, మహిళల 12 వ బీచ్ కబడీ సెలక్షన్స్ ఏప్రిల్ 24వ తేదీన బాపట్ల మున్సిపల్ హై స్కూల్ క్రీడా ప్రాంగణంలో జరుగుతాయని అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మంతెన సుబ్బరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సెలక్షన్స్ లో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకుని రావాలని ఆయన తెలియజేశారు.ఈ యొక్క సెలక్షన్స్ మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతాయన్నారు ఎంపికైన క్రీడాకారులు అంతర్ జిల్లాల పోటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు.

# పిజిఆర్ఎస్ నిర్వహించిన ఎస్పీ

బాపట్ల, మేజర్‌న్యూస్: దివ్యాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులు అత్యంత ప్రాధాన్యతతో చట్ట పరిధిలో విచారించి పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలు మూలల నుండి జిల్లా పోలీస్ ప్రధాన కార్యా యానికి వచ్చిన 71 మంది అర్జీదారులు వారి సమ స్యలను జిల్లా ఎస్పీకి విన్నవించుకొని లిఖిత పూర్వ కమైన అర్జీలను అందజేశారు. జిల్లా ఎస్పీ అర్జీదా రుల సమస్యలను కూలంకషంగా విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అర్జీలను చట్ట పరిధిలో విచారించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.కర్లపాలెం మండలం గణపవరం కు చెందిన కప్పల వెంకట సుజాత అను మహిళా అంగవైకల్యంతో బాధపడుతు నడవలేని స్థితిలో వున్న దివ్యాంగుడైన ఆమె కుమారుడు యశ్వంత్ కుమార్ ను ఆటోలో తీసుకొని పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చింది. ఆ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ సహృదయ భావనతో స్పందించి స్వయంగా కార్యాలయం బయటికి వచ్చి ఆటోలో ఉన్న యశ్వంత్ ను చూసి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. చట్ట పరిధిలో వారి సమస్యను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని సంబంధిత పోలీస్ అధికా రులను ఆదేశించారు. పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామానికి చెందిన మహమ్మద్ ఇలియాజ్ అను అతను, మరొక వృద్ధురాలు వృద్ధాప్యం వల్ల నడవడానికి ఇబ్బంది పడుతూ పోలీస్ ప్రధాన



కార్యాలయానికి రాగా వారి పరిస్థితిని గురించి పోలీస్ అధికారుల ద్వారా తెలుసుకున్న జిల్లా ఎస్పీ స్వయంగా వారి వద్దకే వెళ్లి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. సమస్యను చట్ట పరిధిలో విచా రించి పరిష్కరించాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, సిసిఎస్ డిఎస్పి జగదీష్ నాయక్ ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్లోబల్ టీచర్ హరికృష్ణ ఆదర్శప్రాయుడు: ఎంఈఓ

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం లోని ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్లోపాధ్యాయుడు పచ్చారు హరికృష్ణ గ్లోబల్ టీచర్ గా ఎంపికై పాఠశాలలకు ఆదర్శప్రా యునిగా నిలిచారని భట్టిప్రోలు మండల విద్యాశాఖ అధికారి నీలం దేవరాజ్ అన్నారు. ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బదిలీపై వెళ్ళ నున్న హరికృష్ణను సోమవారం ఉపాధ్యాయులు,పుర ప్రముఖులు పాఠశాలలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎంఈఓ దేవరాజ్ మాట్లాడుతూ 2017 నుండి నేటి వరకు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ ఆ పాఠశాలకు చేసిన కృషి పలువురికి ఆదర్శంగా కావాలని ఆయన కోరారు. అనేక బోధనా పద్ధతులు అమలు జేసి అనేక అవకాశాలు కల్పించారన్నారు. 2023 గ్లోబల్ టీచర్ ప్రైజ్ ఫైనలిస్ట్ గా ఎంపిక య్యారని, యునెస్కో వర్కీ ఫౌండేషన్ సం యుక్తంగా ప్రతి ఏటా నిర్వహించే ప్రతిష్టాత్మక అంతర్జాతీయ అవార్డుకు ప్రపంచవ్యాప్తంగా



8,000 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేయగా,టాప్ 50 మంది జాబితాలో హరికృష్ణ ఒకరుగా నిలవడం దేశానికే గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. హరికృష్ణను ఎంఈఓ, పాఠశాల ఉపాధ్యా యులు, ప్రధానోపాధ్యా యులు,పుర ప్రముఖులు శాలువా లతో, పూల మాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాచర్ల మోహన రావు,కాటూరి లక్ష్మీనారాయణ, అన గాని ఏడుకొండలు, దామెర్ల శ్రీనివాసరావు, మాచర్ల భాను,చందలూరి తాండవ కృష్ణ, మాచర్ల రాము,మాచర్ల హేమసుందర రావు, ఆకురాతి జగదీష్,పంచమర్తి కోటేశ్వరరావు, నల్లూరి శ్రీకాంత్,మాచర్ల రంగారావు,మాచర్ల నాగరాజు,పంచమర్తి దుర్గాదేవి, ఉపాధ్యా యులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ ప్రతిష్ఠలో ఎమ్మెల్యే వేగేశన

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేగలవారిపాలెం గ్రామంలో బురకాయ అంకమ్మ వారి నూతన దేవాలయ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అఫ్జల్, వెంకటపతిరాజు, నిజాం,నరసరాజు,దేగల శ్రీనావాసరెడ్డి, ఏడుకొండలురెడ్డి, దేగల శ్రీనావాసరెడ్డి, సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం పాత బస్టాండ్ వద్ద కనమాల నాగరాజు ఏర్పాటు చేసిన చలివేం ద్రాన్ని ప్రారంభించిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు ,కనమాల నాగరాజు, మందపాటి ఆంద్రెయ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి సాయం చేయాలి: తన్నీరు సింగరకొండ

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: పిడుగు పడి వరి కుప్ప దగ్ధమైన సంఘటనలో ఈ క్రాప్ నమోదు, కౌలు రైతు కార్డు కు ముడి పెట్టకుం డా బాధితుడైన కౌలు రైతు రేగులు గడ్డ వినయ్‌కుమార్‌ను తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ. బాపట్ల మండలం మూలపాలెం గ్రామంలో ఇటీవల అకాల వర్షానికి పిడుగులు పడి రెండు ఎకరాల వరికుప్ప దగ్ధమైన సంఘటన సింగరకొండ ను తీవ్రంగా కలిసివేసి ందన్నారు. ఈ సందర్భంగా సోమవారం సిం గరకొండ మూలపాలెం గ్రామం రేగులగడ్డ విన య్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించి జరిగిన ఘటనపై ప్రభుత్వం నుండి సాయం అందిం చాలని అని ఆరా తీశారు. వినయ్ కుమార్ సింగరకొ ండ తో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఏ సా యం అందలేదని వీఆర్వో, ఏఇ వచ్చి వివరాలు



రాసుకువెళ్లారని తెలియజేశారు. సింగరకొండ మాట్లాడుతూ కౌలు రైతు రేగుల గడ్డ వినయ్ కుమార్ వరికుప్ప దగ్ధమై వారం అవుతున్న అధికారులు ఆసరా కల్పించలేకపో యారని, కళ్ళ ముందు ఘోరం జరుగుతున్న అగ్నిమాపక కేంద్రం వాహనం అందుబాటులో లేకపోవడం తో వరికుప్ప పూర్తిగా బూడిద పాలు అయ్యిం దని అన్నారు. జిల్లా కేంద్రంలో మరో ఫైర్ ఇం జన్ ఏర్పాటు చేయాలని ఈ సంద ర్భంగా డిమాండ్ చేశారు. ఈ క్రాపు, కౌలు రైతు కార్డు, తదితర అంశాలతో ముడి పెట్టకుండా బాధితు డను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు సింగరకొండ.

## ఆట్ల అభిలాస్యశ్రీని అభినందించిన ఎమ్మెల్యే



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: గుంటూరులో జరిగిన జాతీయస్థాయి ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఆర్గనైజేషన్ పరీక్షలో బాపట్ల శ్రీనివాస్ నగర్ కాలనీ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని ఆట్ల అభిలాస్య గ్రాండ్ ప్రైజ్ లాప్టాప్ సాధించగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతులమీదుగా ఆ లాప్ టాప్ ను అందజేసి అభిలాస్య శ్రీ ని అభినందించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఎన్.ఏ.జి.ఎం అంజయ్య, ఆర్.ఐ. అప్పాజీ, ప్రిన్సిపల్ అరుంధతి దేవి, కోఆర్డినేటర్ గోపీచంద్, డీన్ శివకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం పన్ను చెల్లిస్తాం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: శాఖా గ్రంథా లయం దోర్నాల నందు చిన్నగుడిపాడు, వై.చెర్లోపల్లి ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి ఎన్.శివకోటేశ్వర రావుని కలిసి గ్రంథాల యానికి కట్టవలసిన గ్రంథాలయం పన్ను గురి ంచి అడగడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి ఈ నెలాఖరులోపు తప్పనిసరిగా గ్రం థాలయం పన్ను చెల్లిస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం గ్రంథ పాలకుడు డి.వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బీడీసీఎల్



నిర్వాహకులు వి.శేశిరెడ్డి, జె.శ్రీనివాసులు, బి.ఆదిలక్ష్మి, ఎల్.శివ మంజుల దేవి మొదలగు వారందరూ కలిసి గ్రంథాలయ పన్ను కొరకు కృషి చేశారు.



## మాట ప్రకారమే డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తాం

**మొదటి పేజీ తరువాయి** వ్యవస్థ బలోపేతానికి కావాల్సిన విధంగా నిధులు కేటాయిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. వైసీపీ హయాంలో విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఈ కారణంగా పాఠశాలల్లో డ్రాపౌట్ల సంఖ్య పెరిగినట్లు పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో మాత్రమే కాకుండా సిఎస్ఆర్ నిధులను కూడాను సమర్ధవంతంగా వినియోగించుకొని అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. సిఎస్ఆర్ నిధుల ద్వారా నియోజవర్గంలోని విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు. అంతేకాకుండా ఇటీవల కాలంలోనే దివ్యాంగులకు సుమారు 41 పైగా స్కూటీలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రజల మధ్య ఆర్థిక అసమానతలను తొలగించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు స్పష్టం చేశారు. అనంతరం స్కూల్ అసిస్టెంట్ పరిమి కోటేశ్వరరావు ఉద్యోగ విరమణ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హాజరయ్యారు. ఉపాధ్యాయునిగా కోటేశ్వరరావు విశేష సేవలు అందించినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ఎంతో మందికి ఆయన ఆదర్శం అని చెప్పారు.

## 'మన మిత్ర' అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలి



**మొదటి పేజీ తరువాయి** జిల్లా అధికారులతో కలిసి, వాట్సప్ గవర్నెన్స్, శక్తి యాప్ అవగాహన కార్యక్రమాలు, జాతీయ ఉపాధి హామీ పథకం అమలు, జి.ఎన్.డబ్ల్యు.ఎన్ సర్వీసెస్, మిస్సింగ్ సిటిజన్స్ మ్యాపింగ్, గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య ఏర్పాట్లు తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, ఏపీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 'మన మిత్ర' పేరుతో ప్రవేశ పెట్టిన వాట్సప్ గవర్నెన్స్, శక్తి యాప్ అవగాహన కార్యక్రమాలు ఈ నెల 15 వ తేదీ నుండి సచివాలయాల పరిధిలో జరుగుచున్నదన్నారు. ఈ అవగాహన ప్రక్రియ క్షేత్ర స్థాయిలో పటిష్టంగా అమలు చేయడం, ప్రభుత్వం రుపొందించిన బ్రోచర్ ను ప్రజలకు అందచేయడంతో పాటు వారి మొబైల్ ఫోన్ నందు సంబంధిత యాప్ లు డౌన్లోడ్ చేయడం జరగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 'మన మిత్ర' పేరుతో ప్రవేశ పెట్టిన వాట్సప్ గవర్నెన్స్ ముఖ్య ఉద్దేశ్యంను దాని వలన కలుగు లాభాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డ్వామా పిడి జోసఫ్‌కుమార్, డిపిఓ వెంకటనాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బాలశంకరరావు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి మునిసిపల్ కమీషనర్లు, డిఎల్.డి.ఓలు, ఎంపిడిఓలు, ఈఓ పిఆర్డిలు, ఎపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ మానవ శ్రేయస్సు కోసం అల్లాను ప్రార్ధించండి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన కృషి వెనలేనిదని అన్నారు. ఒంగోలు నగరంలో షాదీఖానా నిర్మాణంతో పాటు అనేక కార్యక్రమాలు, ముస్లీం సంక్షేమం కోసం చేసిన కార్యక్రమాలు ఒక్క తెలుగుదేశం పార్టీ హయాంలోనే జరిగాయన్నారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హజ్ యాత్రికుల కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ముస్లీం సోదరులంతా ప్రార్ధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముస్లీం నాయకులు పఠాన్ హనీఫ్ ఖాన్, షేక్ కఫీల్ భాషా, అజిమున్నీషా, మత పెద్దలు షేక్ ఆహీద్ మౌలానా, షేక్ సాదిక్, అసద్, అమరుల్లా, సిలార్, మున్నా, భష్కీడి తదితరులు పాల్గొన్నారు.




## డబల్ ఇంజన్ సర్కార్‌తో చీరాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి: ఎంపి కృష్ణప్రసాద్

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రూరల్ ఆర్డీవో కార్యాలయంలో ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే మాలకొండయ్యలు వివిధ శాఖల అధికారులతో కలిసి సమక్ష నిర్వహించారు. సందర్భంగా చీరాల డివిజన్ స్థాయిలో నెలకొన్న సమస్యలపై ఆయా అధికారులను ఎంపి ఆరా తీశారు. డబల్ ఇంజన్ సర్కార్ పాలనలో బాపట్ల చీరాల ప్రాంతాలు జంట నగరాలగా అభివృద్ధి చెందనున్నాయని ఎంపీ స్పష్టం చేశారు. హైవే రోడ్లు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, రైల్వే ఫ్లైఓవర్ బిడ్జీలు బాపట్ల, చీరాల ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో అందుబాటులోకి



రానున్నాయన్నారు. విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు, ప్రధాని నరేంద్ర మోది సహకారాలతో ఎపి అభివృద్ధిలో అగ్రగామిగా ముందుకు దూసుకు వెళుతుందని బాపట్ల లేదా చీరాలలో వందే భరత్ రైలు స్టాప్‌కు ప్రపోజల్ పెట్టామని ఎక్కువ శాతం చీరాలలో స్టాప్ వచ్చే అవకాశం ఉందని ఎంపీ అన్నారు. డబుల్ ఇంజన్ సర్కారుతో కూటమి ప్రభుత్వం ముందుకు దూసుకువెళుతుందని 100శాతం నిధులతో కేంద్ర ప్రభుత్వం ఏపీలోని పలు అభివృద్ధి పనులకు నిధులను కేటాయించిందని అందులో భాగంగానే బాపట్ల జిల్లాలో రైల్వే ఓవర్ బ్రిడ్జిలు తీరప్రాంతాల అభివృద్ధి నేషనల్ హైవే నిర్మాణాలు పలు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఎంపీ అన్నారు. కార్యక్రమంలో జెసి ప్రకార్ జైన్, ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.





## 'మీకోసం' అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : 'మీ కోసం' కార్యక్రమంలో వచ్చే అర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితిల్లోనూ అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వీటిని ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. 'మీ కోసం' కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నందున ప్రతి ఒక్క అర్జీ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వాటికి అర్ధవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కారం చూపాలని అధికారులకు దిశానిర్దేశం చేసారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్ లైన్‌లో వచ్చిన వినతులను చూడాలని ఆమె చెప్పారు. సాంకేతిక సమస్యల వలన క్షేత్రస్థాయిలో పరిష్కరించలేని అర్జీలు వస్తే ఆ విషయాన్ని ప్రజలకు అప్పుడే స్పష్టం చేయాలన్నారు. వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో బి. చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు జాన్సన్, వరకుమార్, డిప్యూటి కలెక్టరు పార్ధసారధి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఏపిటిసిఏ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

### అభినందించిన ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరలోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ఏపీ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యుల ప్రమాణస్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌లు హాజరైయ్యారు. ఏపిటిసిఏ ప్రకాశం జిల్లా అధ్యక్షులు గేరా అజయ్ కుమార్, సెక్రటరీ శివ కోటిరెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీని మాగుంటతో పాటు దామచర్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో హర్షిణీ విద్యా సంస్థల అధినేత గోరంట్ల రవికుమార్, ఏపిపిఎస్ఏ ఫౌండేషన్ రాము, ఏపిపిఎస్ఏ స్టేట్ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్య రాజు, స్టేట్ లీడర్ ప్రకార్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.







## అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధికి పాటుపడాలి: ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని మండల పరిషత్ అధికారులతో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో వేసవి విడిది అవడంతో గ్రామాల్లో నీటి ఏద్దడిని అరికట్టెందుకు ఏ ఏ గ్రామాల్లో నీటి కొరత ఉన్నదో తెలపాలని సూచించారు. నీటి బోర్ల మరమ్మత్తులు ఎప్పటికి అప్పుడు చేపట్టాలని తెలిపారు, ప్రజాప్రతినిధులు నిధులు అదుకారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని మండల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. తర్లుపాడు మండలానికి రిలైన్స్ గోబర్ గ్యాస్ కోసం 1200 ఎకరాలు భూమి అవసరం అని, గోబర్ గ్యాస్ పరిశ్రమ ద్వారా 2000 మందికి ఉపాధి, 250 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని దీనికి కౌలుకు భూమి ఇచ్చే రైతుకు ఎకరాకు 30వేలు ఇస్తారని తెలిపారు దీనిపై అందరు దృష్టి సారించి మండల అభివృద్ధికి తోడ్పాటుకు కృషి చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేళ్లముడుపు డిజిటల్ అసిస్టెంట్, ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్, ఈపిఓఆర్డీ సుకుమార్, ఏఓ బుర్రి చంద్రశేఖర్, టైపిస్ట్ రమణ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కోటేశ్వరరెడ్డి, పంచాయితీ కార్యదర్శులు, మండల నాయకులు పాల్గొన్నారు.



## 23న ఎంపి మాగుంట పర్యటన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 23వ తేదీన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పర్యటన వివరాలను క్యాంపు కార్యాలయం ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 8 గంటలకు ఒంగోలులోని మాగుంట కార్యాల యంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 11కి ప్రకాశం భవన్ ఆవణలోని ప్రజా సమస్యల పరిష్కార మందిరంలో జిల్లా సమీక్షా కమిటీ సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు మాగుంట కార్యాయలంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 5 గంటలకు స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## సమస్యలపై ప్రజారోగ్య వైద్య ఉద్యోగులు కలెక్టర్‌కు వినతి

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల మున్సిపల్ ఆఫీసులో బాపట్ల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం ఐఎన్టియుసి 3194 జిల్లా అధ్యక్షులు చింత శేషు బాబు ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు కలెక్టర్ వెంకట మురళిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వర్క్ చేస్తున్నటువంటి ఏఎన్ఎంలకి ఇతర డిపార్ట్మెంట్లు వర్క్ ఎల్లోట్మెంట్ చేస్తూ వారి వారి మాతృ సంస్థ ఉద్యోగాలు చేసుకుని కుండా ఇతర డిపార్ట్మెంట్లో సర్వేలు, ఆన్లైన్లో చేయించడం జరుగుతుందన్నారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి ఇతర డిపార్ట్మెంట్లు వర్కులను ఏఎన్ఎమ్‌కి ఏ వర్క్ కూడా అలర్ట్ చేయద్దు అని అధికార్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్‌కి ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.


## వేస్ట్ పిక్కర్స్ ఇళ్లను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యేలు



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల ఫైర్ స్టేషన్ రైల్వే గేటు సమీపంలో స్మశానం వద్ద రోడ్డు పై నివాసం ఉంటున్న వెస్ట్ పిక్కర్స్ ఇళ్లను కలెక్టర్ వెంకట మురళి, ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి నివాసులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సొంత ఇళ్ళు లేకపోవడంతో స్మశానంలోనే తామంతా జీవనము సాగిస్తున్నామని..తమకు గృహ నిర్మాణం చేపట్టి, తాగునీరు,విద్యుత్ కనెక్షన్,జీవన ఉపాధి కల్పించాలని వారు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ వెంకట మురళి హౌసింగ్ పీడీతో ఫోన్లో సంభాషించి తక్షణమే యుద్ధ ప్రాతిపదికన ఇళ్ల నిర్మాణం చేపట్టి వారికి అందించేలా ప్రతిపాదనను సిద్ధం చేయాలన్నారు.ఆ దిశగా నివేసన స్థలాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య మాట్లాడుతు ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ పథకాలన్నింటిని అందిస్తామని పెన్షన్లు, కుట్టు మిషన్లపై శిక్షణ అందించి ఉపాధి చూపించి అన్ని విధాల ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో డిబిఆర్ సి ఏరియా కోఆర్డినేటర్ భగవాన్ దాస్, ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, తహ సిల్దార్ గోపీకృష్ణ,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు బీసీ కార్పొరేషన్ ప్రొసీడింగ్ కాపీ అందజేత

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం వెనుక బడిన కులాలు, ఆర్థికంగా వెనుకబడిన కులాలకు అందిస్తున్న బీసీ కార్పొరేషన్ ప్రొసీడింగ్స్ కార్యక్రమానికి విచ్చేసిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్, ఈవోపిఆర్డీ టి.సుకుమార్, ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి పుష్పగుచ్ఛంతో సాధర స్వాగతం పలికారు. అనంతరం బీసీ కార్పొరేషన్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీ అందజేశారు అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మండలంలో 30 మంది బిసిలకు సబ్సిడీ బీసీ కార్పొరేషన్ లోన్స్ ఇవ్వడం జరిగిందని అందులో 19 మందికి ప్రొసీడింగ్స్ వచ్చాయని, 11మంది లబ్ధిదారులవి పరిశీలనలో ఉన్నాయని



తెలిపారు. కూటమి ప్రభుత్వం వెనుకబడిన కులాలకు సబ్సిడీ ద్వారా చేయూతను ఇచ్చి వారిని ఆర్థికంగా రాణించేందుకు కృషి చేస్తుందని అందుకే కార్పొరేషన్ సబ్సిడీ ద్వారా మొత్తం 52 రకాల స్వయం ఉపాధి యూనిట్లను స్థాపించుకునేందుకు ప్రోత్సాహంకల్పిస్తుందని వీటితో పాటు రూ.8 లక్షల యూనిట్ విలువతో జనరిక్ మందుల దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు కూడా అవకాశం కల్పించారు అని బీ ఫార్మసీ చేసిన నిరుద్యోగులకు జనరిక్ మందులు దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు రుణాలు అందజేశారని, గొర్రెల పెంపకం, మినీ డెయిరీ, మోడ్రన్ పవర్ లాండ్రీ, ఆటో, టాటా ఏస్, వెదురు బుట్టల తయారీ, సెల్ ఫోన్ రిపేర్ వంటి 52 రకాల స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు రుణాలను మంజూరు చేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టిడిపి సభ్యులు కంచర్ల కాశయ్య, టిడిపి మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, మాజీ జడ్పీటీసీ రావి బాషాపతి రెడ్డి, యూత్ అధ్యక్షులు మేకల వెంకట్ యాదవ్,టిడిపివాణిజ్యవిభాగం సభ్యులు పి.గోపినాధ్ చౌదరి, ఎస్ఎంసి చైర్మన్ వెన్నా రాజా రామ్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఈర్ల వెంకటయ్య, టిడిపి నాయకులు కాలంగి శ్రీనివాసులు యాదవ్, గుఱ్ఱపుసాల నరసింహ, గ్రామ కమిటీ అధ్యక్షులు గౌతుకట్ల సుబ్బయ్య యాదవ్, సంధ్యాల కాశయ్య, కార్యదర్శి ఈర్ల పెద్ద కాశయ్య, గోసు వెంకటేశ్వర్లు, బూత్ కమిటీ సభ్యులు షేక్ ఖాసిం వలి, బొంబాయి వలి, జాన్, కుందురు పెద్ద సత్యనారాయణరెడ్డి, కోటపాటి వెంకటేశ్వర రెడ్డి, కుందురు చిన్న కాశీరెడ్డి, జనసేన నాయకులు గుంటు మోషే, గంజరపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటిస్తూ లేఅవుట్ల క్రమబద్ధీకరణ చేయాలి: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: లే అవుట్ల క్రమబద్ధీకరణలో నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో బాపట్ల మున్సిపాలిటీ, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని అక్రమ లే అవుట్ ల పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజేష్ బాబు పాల్గొన్నారు. 2019 నుండి మున్సిపాలిటీ, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని అక్రమ లే అవుట్ల ను గుర్తించి వివరాలు తెలపాలని ప్రభుత్వం ఆదేశించిందని దానికి సంబంధించి మున్సిపాలిటీ, బావుడా పరిధిలోని తొమ్మిది మండలాలలో మొత్తం 183 లే అవుట్లను గుర్తించి వాటి వివరాలను డిటిసిపికి పంపటమైనదని, వివరాలను పత్రికలలో ప్రచురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని



అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అందులో 86 లే అవుట్లను 22ఎ కింద గుర్తించి రిజిస్ట్రేషన్ కాకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కు పంపడమైనదని మిగిలిన లే అవుట్లను సబ్ డివిజన్లుగా చేసి పంపాలని వాటిని తిప్పి పంపారని వారు కలెక్టర్ కు వివరించారు. 183 లే అవుట్ల క్రమబద్ధీకరణకు సాధ్యాసాధ్యాలపై జిల్లా కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. కొత్త లేఅవుట్ల అనుమతులకు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి నిబంధనల మేరకు అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ల్యాండ్ కన్వర్షన్ కు, ఇంటి నిర్మాణాలకు సంబంధించి మునిసిపాలిటీ, బావుడా, పంచాయతీ పరిధిలోని నిబంధనలను ప్రజలకు అర్థమయ్యే విధంగా తయారు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లేఅవుట్ల క్రమబద్ధీకరణ ఆలస్యం అవుతుందని, తద్వారా ప్రభుత్వానికి వచ్చే రాబడి తగ్గుతుందని, బాపట్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని,వాటిని వీలైనంత త్వరలో నిబంధనల మేరకు క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి గంగాధర్ గౌడ్, డిపిఒ ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి,బావుడా ప్లానింగ్ అధికారి షేక్ ఖలీషా, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిపి ఆళ్ల సుబ్బమ్మకు అభినందన సభలో ఎమ్మెల్యే తాటిపర్తి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: సోమవారం ఆళ్ల సుబ్బమ్మ ఎంపిపిగా పదవి చేపట్టిన సందర్భంగా సన్మాన సభను నిర్వహించారు. ముందుగా దివంగత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం అక్కడ నుండి ఎంపీడీఓ కార్యాలయం దగ్గరలోని సభ వేదిక వరకు వైసిపి క్యాడర్‌తో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సన్మాన సభకు వై.పాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ సభాధ్యక్షునిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి పార్టీ జిల్లా అధ్యక్షులు, దర్శి శాసన సభ్యులు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మూడు జిల్లాల కో-ఆర్డినేటర్ మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వర రావు మాజీ ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వై.పాలెం నియోజక వర్గం ఎప్పటికిని వైసీపీకి కంచు కోటగానే ఉంటుందని, జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల కాలంలో ఎన్నో సంక్షేమ పథకాలను అందించి, ప్రజల





సంక్షేమానికి పని చేశాడన్నారు. అధికార పార్టీ నాయకులు ఎన్నో కుట్ర కుతంత్రాలు పన్నిన వాటిని పటాపంచలు చేసి త్రిపురాంతకం ఎంపిపి ఎన్నికలో వైసీపీకి విజయాన్ని అందించిన విషయంలో ఎంఎల్ఎ తాటిపర్తి కీలక భూమిక పోషించిన విషయం పలువురు వక్తలు కొనియాడడం జరిగింది. ఈ విజయానికి సహకరించిన ఎంపిటిసి సభ్యులను, మరి ముఖ్యంగా ఈ ఎంపిపి ఎన్నికల్లో ఊహించని ఘన విజయం అందించిన త్రిపురాంతకం 2 ఎంపిటిసి మాలపాటి సృజనను, మేడపి ఎంపిటిసి కృష్ణను పలువురు ప్రత్యేకంగా అభినంది ంచారు. ఈ కార్యక్ర మానికి నియోజక వర్గంలోఐద మండ లాల ఎంపిపిలు, పార్టీ కన్వీనర్లు నాయకులు, స్థానిక సర్పంచ్ పొన్న వెంకట లక్ష్మి,,సర్పంచ్ సంఘం అధ్యక్షులు శేషం రంగబాబు నాయుడు, దువ్వలి మాజీ సర్పంచ్ మురారీ గాలేయ్య, గోలమారి బాలకోటి రెడ్డి,నియోజక వర్గం మహిళా అధ్యక్షురాలు సరళ కుమారి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేశారు.

## ధరిత్రి దినోత్సవ సదస్సుకు ఆహ్వానం

బాపట్ల, మేజర్‌న్యూస్: వరల్డ్ ఎర్త్ డే సదస్సుకు ఆసక్తి కలవారు హాజరు కావాలని కోరారు బాపట్ల ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు. మానవులకు ఉన్న మాదిరిగానే, భూమాతకు కూడా అనేక హక్కులు ఉన్నాయి. వాటిని గుర్తించి, పరిరక్షించవలసిన బాధ్యత మానవాళి మీద ఉంది. ఈ పుడమి తల్లి హక్కులు పై నేడు ధరిత్రీ దినోత్సవం సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో, ఎస్ ఎం జి జూనియర్ కళాశాలలో ఉదయం 10 గం లకు జరిగే ఈ సదస్సులో జిల్లా అటవీ శాఖ అధికారి ఎల్ భీమయ్య ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. ఆసక్తి కలవారందరూ పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు.




## రఘురామయ్యకు నివాళులర్పించిన నామన

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం దర్శి పెద మస్తాన్ నగర్ లోని తోట రఘురామయ్య అనారోగ్యం కారణంగా మృతి చెందారని సమీప బంధువులు సమాచారం ఇవ్వగా వారి నివాసానికి చేరుకొని ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ.



# రాబోయే రోజుల్లో రైతులకు అండగా ఉంటాం

**– సర్వేరెడ్డిపాలెం రైతులతో ముఖాముఖిలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్యాణ్ చక్రవర్తి –**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు వికసిత్ భారత్‌లో భాగంగా అన్ని రంగాల ప్రజలను కలిసి వారికి ఉన్న ఇబ్బందులను తెలుసుకునే కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నిడమానూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి సోమవారం ఒంగోలు మండలంలోని సర్వేరెడ్డిపాలెం రైతులతో ముఖా ముఖిగా ముచ్చటించారు. ప్రకాశం జిల్లాలో ప్రధాన పంటలైన శెనగ, పొగాకు రైతులతో మాట్లాడారు. పంటలు వేసేటప్పుడు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. పొగాకుకు శెనగ పంటకు ప్రస్తుతం ఉన్న గిట్టుబాటు ధర, వేలం జరుగుతున్న తీరు తదితర అంశాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పొగాకు, శెనగ రైతులకు మరింత గిట్టుబాటు ధర వచ్చేలా చూస్తామని తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపిలు బిజెపి రాష్ట్ర, కేంద్ర నాయకులతో మాట్లాడి రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా చూడాలని బీజేపీ కూటమి సభ్యులు తరుపున కళ్యాణ్ చక్రవర్తి కోరారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ చక్రవర్తితో పాటు గ్రామనాయకులు పుచ్చకాయల సుబ్బారావు, మక్కెన శ్రీనివాసులు, మక్కెన వెంకట్రావు, పుచ్చకాయల శ్రీనివాసులు, ముప్పా సుధాకర్ రావు, మందపల్లి వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులురాయపాటి అజయ్, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్‌లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అన్సారియా





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఇంటర్‌రైజ్ సంస్థ వారు సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు అందచేసిన 5బిఎల్ఎస్ అంబులెన్సులను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సోమవారం ప్రారంభించారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖకు అప్పగించారు. ఈ అంబులెన్సులు సింహపురి ఎక్స్‌ప్రెస్‌వే లిమిటెడ్, టంగుటూరు టోల్ ప్లాజా, జాతీయ రహదారి-16 వారి సిఎస్ఆర్ మద్దతుతో అందించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం. విద్యాసాగర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా. శ్రీనివాసనాయక్, ఎస్ఈఎల్ తరపున ప్రాజెక్ట్ హెడ్ కే.శివకుమార్, టీమ్ లీడర్ సురేశ్ బాబు, సింహపురి సిఎస్ఆర్ కోఆర్డినేటర్ దండా కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి భారత రాజ్యాంగంపై అవగాహన అవసరం

**– జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షుడు చుండూరి రంగారావు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలని ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు పేర్కొన్నారు. జూలై మాసంలో విద్యార్థులకు, యువతకు భారత రాజ్యాంగం కనీస అవగాహన అనే అంశంపై ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక, ఓపిడిఆర్ రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే వక్తృత్వము పోటీలకు జిల్లాలోని కొన్ని పాఠశాల విద్యార్థులను, యువతను సమయత్తం చేసేందుకు పలు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పి. పేరయ్య, ఓపిజిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు, యువజన నాయకులు భీమవరపు సుబ్బారావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ధూళిపాళ్ల వెంకటేశ్వర్లు బృందం ఒంగోలులోని పాఠశాల ప్రధానోపాధ్యాయులను కలిసి పలు పుస్తకాలను అందజేశారు. ఒంగోలులోని బండ్లమిట్ట సెంటర్లో గల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల అదే అన్నా ఉపాధ్యాయులు జి. కృష్ణకుమారి, సోషల్ ఉపాధ్యాయులు డి.చంద్రశేఖర్, కోతిసెంటర్లోని రవీంద్ర భారతి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు టి.లక్ష్మిరాజ్, సోషల్ టీచర్ డి.మల్లికార్జునరావు, భాష్యం స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం.వి రమణారావు, రామ్ నగర్‌లోని మునిసిపల్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ములుకుట్ల సుబ్రహ్మణ్యేశ్వర శర్మ, ఎంఎస్ శ్రావణి, సోషల్ ఉపాధ్యాయులు వై. ఏడుకొండలు, ఆర్. మల్లికార్జునరావు, తెలుగు ఉపాధ్యాయులు కె. మోహన వంశీ, సిహెచ్ అనంతలక్ష్మి లను కలిసి సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక ప్రచురణ భారత రాజ్యాంగం కనీస అవగాహన, రాజ్యాంగ నిర్మాణ సభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 3 చారిత్రక ఉపన్యాసాలు, ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ రచించిన భారత రాజ్యాంగ పీఠిక పుస్తకాల చెట్లను అందజేశారు. రాజ్యాంగంపై ప్రజలలో కనీస అవగాహన కల్పించేందుకు ఈ వక్తృత్వ పోటీలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు, యువతకు రెండు విభాగాలలో నిర్వహించే ఈ పోటీలలో విజేతలకు నగదు బహుమతి పాటు, సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని విద్యార్థులు, యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సి.సి డ్రైన్ శంకుస్థాపనలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని 25 వ వార్డు గాయత్రినగర్‌లో రూ.10లక్షలతో నిర్మిస్తున్న నూతన సి.సి డ్రైన్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా ఈ శంకుస్థాన కార్యక్రమమునకు విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావుకు వార్డు పార్టీ నాయకులు కార్యకర్తలు, కాంట్రాక్టర్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ గణపతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు గుర్రం మాల్యాద్రి, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, కంద్రా మాల్యాద్రి, పెంట్రాల సుబ్బారావు, గుర్రం మల్లికార్జున, బత్తిన వెంకయ్య, బత్తిన మాల్యాద్రి, చిట్టాబత్తిన మాలకొండయ్య, నవులూరి మాలకొండయ్య, పొడపాటి నాగేశ్వరరావు, రావూరి రామకోటయ్య, ముచ్చు వేణు, శ్రీహరి నాయుడు కాంట్రాక్టర్ కంద్రా నర్సయ్య, దివి శంకర్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పూణేలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రధాత, కలియుగ సాంకేతిక విజనరీ నాయకులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఆదివారం రాత్రి పూణే నగరంలో మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన మండల టిడిపి జనసేన నాయకులు ఆర్.కె.వలి, గూడంశెట్టి రవికుమార్ అధ్వర్యంలో మండల టిడిపి టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, నాయకులు పాల్గొని ఆనందంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుని పలువురికి పంచిపెట్టారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తూ అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి రాష్ట్రప్రజల అభిమానాన్ని పొందిన మహానేత చంద్రబాబునాయుడు అని దేశానికి ఆదర్శంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి ప్రపంచస్థాయిలో తెలుగురాష్ట్రాలకు ప్రత్యేకస్థానం సంపాదించిన చంద్రబాబునాయుడు ప్రజల దీవెనలతో మరింత సుపరిపాలన అందించాలని కోరుకుంటూ చంద్రబాబునాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ సందర్భంగా తయారుచేసిన కేక్ మీద ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సింహాసనంపై కూర్చున్న చిత్రలేఖనం విశేషం. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల నగరోత్సవం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్థానిక అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ ఉత్సవాన్ని పురస్కరించుకొని 16 రోజుల పండుగ అత్యంత వైభవంగా జరిపారు అయ్యవార్లను అమ్మవారు ఇద్దరికీ కూడా వసంతోత్సవాన్ని జరిపి తదుపరి పల్లకిలో నగరోత్సవంగా స్వామివారిలను ఊరేగింపు చేశారు తదుపరి తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో అర్చకులు శేష శ్రీధర్ శర్మ దంపతులు ఇంకా పుత్తూరు ఆంజనేయులు గారు నారాయణ వెంకట రావు, పులిపాటి సాంబశివరావు, పొన్నూరు లీలా కిషోర్, వద్దంటే పవన్ కుమార్, వి.వెంకటనరేష్, విప్పర్ల సుబ్బారాయుడు, దొంతు వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజానీకం భక్తులు దండోప దండాలుగా వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## వక్ఫ్ బిల్లు సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని నిరసన




కనిగిరి, మేజర్‌న్యూస్: వక్ఫ్ సవరణ బిల్లును పార్ల మెంటులో ఆమోదించడాన్ని నిరసిస్తూ కనిగిరి జమియత్ ఉలమా అంజుమన్ ఏ కమిటీ ఇస్లామియా కమిటీ నాయ కుల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కనిగిరి ఒంగోలు బస్టాండ్ షాదిఖానా నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు నిర్వహించారు. అనంతరం అధికారు లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కనిగిరి జమియత్ ఉలమా అంజుమన్ ఏ ఇస్లామియా కమిటీ ప్రతినిధులు సయ్యద్ యాసీన్ మాట్లాడారు. పామూరు బస్టాండు నందు మానవహారం ఏర్పాటుచేసి అనంతరం ఆర్డీవోకి వినతిపత్రం అందజేశారు. ఈర్యాలీలో కనిగిరి జమియత్ ఉలమా, అంజుమన్ ఏ కమిటీ ఇస్లామియా కమిటీ అధ్యక్షుడు షేక్ అహమ్మద్, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, రోషన్ సందని, గుడిపాటి ఖాదర్, షేక్ ఫిరోజ్, ముస్లిం సోదరులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# కూరగాయల షాపులను వెంటనే తెరిపించాలి: సిపిఎం



మార్కాపురం, మేజర్‌న్యూస్: శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల రోజులలో ప్రజలకు అందుబాటులో ఉంచవలసిన కూరగాయలను అక్రమంగా వేలం పాట నిర్వహించి, షాపులను మూసివేసి, అధిక ధరలకు విక్రయించుచున్న కూరగాయల హోల్‌సేల్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం గ్రీవెన్స్ సెల్‌లో మార్కాపురం సబ్ కలెక్టర్‌కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల రోజులలో కూరగాయలను బ్లాక్ మార్కెట్ చేయడం,షాపులన్నీ మూసి వేయడం, ఒకటే షాప్‌కు మాత్రమే పర్మిషన్ ఇవ్వడం, లక్షలాది రూపాయలను ప్రజలపై భారం వేయడం నిత్యవసర వస్తువుల చట్టాన్ని అతిక్రమించడమేనని అన్నారు. వెంటనే షాపులను తెరిపించి, యధావిధిగా కూరగాయలను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. స్పందించిన సబ్ కలెక్టర్ వెంకట త్రివిద్యనాథ్ మాట్లాడుతూ చట్టాన్ని అతిక్రమించిన ఎవరిపైనైనా చర్యలు తీసుకుంటామని, వెంటనే షాపులు తెరిచేందుకు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అర్జీ అందజేసిన వారిలో సిపిఎం పట్టణ కార్యదర్శి డికెఎం రఫీ, సిపిఎం నాయకులు జవాజి రాజు, సిపిఐ నాయకులు అందె నాసరయ్య, ఎస్.కె కాసిం, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు వేశపోగు సుదర్శన్, ఎంపిజె నాయకులు షేక్ రజాక్ తదితరులు అర్జీ అందజేసిన వారిలో ఉన్నారు.

## ఐటీ ఇంటర్న్‌షిప్‌కు సర్టిఫికేట్లు పంపిణీ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు సోమవారం పదవ తరగతి విద్యార్థులు ఒకేషనల్ సబ్జెక్ట్ ఐటీ నందు ఇంటర్న్ షిప్ చేసినందుకు గాను సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.అనసూయ దేవి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి బి.మస్తాన్ నాయక్ హాజరయ్యారు. ఇంటర్నల్ షిప్ చేసినటువంటి 50 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాలలో ప్రిజం వోకేషనల్ ఐటి ట్రైనర్ సయ్యద్ నాయబ్ రసూల్ ముఖ్యపాత్ర పోషించారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు జి.విజయ మాణిక్యం, వి.నాగమూర్తి, కే.కిరణ్ కుమార్, కే.మీటే నాయక్, కే.అవులయ్య, టి.వెంకట శివ, రామానాయక్, ఓ.లక్ష్మీనారాయణ, డి.పోలయ్య, పి.చంద్రమౌళి, కే.శిరీష రాణి, ఎం.మారుతి రెడ్డి, బి.రమణమ్మ, కే.ప్రసాద్, ఎం.అనిత, టి.నరేష్, ఎం.రిబ్కా సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని సిద్దినాయిని పల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ అంజమ్మ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దారవీడు మండల అభివృద్ధి అధికారి ఎస్.జాన్ సుందరం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలోని తల్లులకు చిన్నారులకు సరైన పౌష్టికాహారం అందించి, వారి ఆరోగ్యాన్ని కాపాడటంలో అంగన్వాడి కేంద్రాలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయన్నారు. సూపర్వైజర్లు అంజమ్మ లక్ష్మీదేవి మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు చిన్న పిల్లలు ప్రతిరోజు ఆకుకూరలు పాలు, గుడ్లు, ఆహారాలు ఉండేటట్లు చూసుకుని రక్తహీనత లేకుండా చూసుకోవాలని వారు తెలిపారు. గర్భవతులు బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకుని తమ పిల్లల ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రం కార్యకర్త నాగమ్మ, ఆయా రమాదేవి, తల్లులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యార్థుల సేవా కార్యక్రమాన్ని ప్రారంభించిన కదిరి పార్థసారథి




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలలో చదువుతున్న నాలుగవ సంవత్సరం విద్యార్థులు తమ విద్యాభ్యాసంలో భాగంగా ఆచార్య యన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆదేశాలమేరకు జాతీయ సేవా పథకం కార్యక్రమాలను సోమవారం కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరిపార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం కదిరి పార్థసారథి మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో వ్యవసాయ విద్యను అందరికీ ఉపయోగపడేలా కళాశాలలను స్థాపించి విద్యార్థులకు అవసరమైన అన్నివసతులు కల్పించినట్లు అన్నారు. అదేవిధంగా వ్యవసాయ విద్యార్థులు సేవాకార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని గ్రామస్థులు విద్యార్థులకు సహకరించి వ్యవసాయ విధానంలో మెళకువలు తెలుసుకోవాలని విద్యార్థులు గ్రామాల్లో వ్యవసాయరంగ అభివృద్ధికి రైతులకు అవగాహన కల్పించాలని జాతీయ సేవాకార్యక్రమాలు వారంరోజులపాటు నిర్వహిస్తున్నట్లు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి, కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, సలహాదారులు డాక్టర్ రామస్వామి, యన్‌యస్‌యస్ కార్యక్రమం ఇంచార్జి అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీవిద్య, కళాశాల సిబ్బంది, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోషణ పక్వాడపై అవగాహన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: బాలింతలకు గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే పోషణ పక్వాడపై సోమవారం సెక్టార్ సూపర్వైజర్ ఎల్.విజయ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు అంగన్వాడి కేంద్రంకు పంపించే విధంగా తల్లిదండ్రులు సహకరించాలన్నారు. ఈ కేంద్రంలో మౌలిక వసతులతో కూడిన విద్యా ఆటపాటలతో పాటు మధ్యాహ్న భోజనం కూడా కల్పిస్తున్నట్లు చెప్పడం జరిగిందన్నారు. అంగన్వాడి కార్యకర్తలు కేంద్రం నిర్వహించే టప్పుడు ఆ గ్రామ ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా విధులు చేపట్టాలన్నారు. ప్రతి నెల అంగన్వాడి కేంద్రంలో పిల్లల బరువును తప్పనిసరిగా తీయాలని వీటిపై నిర్లక్ష్య వహించరాదని పిల్లల కోడిగుడ్లు ఉడకబెట్టి తినిపించాలని బాధ్యత అంగన్వాడి కార్యకర్తలపై ఆయాలపై ఉందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుల్తాన్ మోదీ, అంగన్వాడి కార్యకర్తలు శ్యామల, యశోద, కేజీయ, ఆయాలు పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.3,42,786లు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం 3,42,786 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహ బాబు తెలిపారు. ఈసందర్భంగా పూజాటికెట్లు ద్వారా 67,670 లడ్డుప్రసాదాలు అమ్మకం ద్వారా 22,915 శాశ్వత అన్నదాన పథకానికి 1,63,409 శాశ్వత పంచామృత అభిషేకం విరాళాలు 60,676 దేవస్థానం మహాప్రాకారం నిర్మాణానికి 25,116 ఇతర విరాళముల ద్వారా 3,000 రూపాయలు మొత్తం 3,42,786 రూపాయలు వచ్చినట్లు ఇఓ తెలిపారు. ఈసందర్భంగా శాశ్వత అన్నదాన పథకానికి నెల్లూరుజిల్లా గూడూరు వాస్తవ్యులు పాబోలు నారాయణ శ్రీమతి విజయలక్ష్మి దంపతులు 1,00,016 రూపాయలు ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ దుగ్గిరెడ్డిజయరెడ్డి సమక్షంలో ఇచ్చినట్లు ఇఓ తెలిపారు. ఈ సందర్భంగా దాతలను స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం మహాప్రాకారం నిర్మాణం పలు అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభిచనున్నట్లు ఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఓ శ్రీగిరిరాజు నరసింహబాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ, దేవస్థానం సిబ్బంది, దాతలు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా అప్పిశెట్టి జన్మదిన వేడుకలు



గిద్దలూరు, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి శెట్టి ఉదయ్ శంకర్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ పట్టణ అధ్యక్షులు అపి శెట్టి ఉదయ్ శంకర్ చాల చురుకైన వ్యక్తి అని, భారతీయ జనతా పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమం గిద్దలూరు పట్టణంలో నిర్వహిస్తూ జిల్లా, రాష్ట్ర పార్టీ నాయకత్వము దృష్టిలో ప్రత్యేక గుర్తింపు పొందడం చాలా సంతోషం అని, యువత బీజేపీ లోకి రావాలని ఈ సందర్భంగా తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు వెంకటేశ్వర్లు,బీజేపీ నాయకులు గర్రె శ్రీధర్, బీజేపీ పట్టణ జనరల్ సెక్రటరీ మునగ సూరి రామకృష్ణ,మరియు వివిధ ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా మిత్రులు,మరియు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొని పూల మాల, శాలువాతో ఘనంగా పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు.



## అంగన్వాడీ కేంద్రాలను ఉపయోగించుకోవాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారంను గర్భిణీలు తీసుకోవాలని జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి అన్నారు. కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో 7 వ పోషణ పక్వాడ పక్షోత్సవాలు నిర్వహించారు. గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన,36 నెలల పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలో నమోదు చేసుకోవడం నిర్వహించారు. పోషకాహారంను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ నాగమేల్లేశ్వరి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు తప్పని సరిగా తల్లిపాలు ఇవ్వాలని. బిడ్డకు 6 నెలలపాటు తల్లిపాలు ఇస్తే వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ అద్దూరి శ్రీనివాసరావు, డాక్టర్ గోపీనాథ్, ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్ రెడ్డి ,సూపర్వైజర్లు కె.శేషు కుమారి, సౌజన్య ,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒకేషనల్ ఉపాధ్యాయురాలిగా విజయ్ పైనీ బాధ్యతలు స్వీకరణ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్ మండల కేంద్రమైన వెలిగండ్ల జిల్లా పరిషత్ పాఠశాలలో ఒకేషనల్ ఉపాధ్యాయురాలిగా విజయ్ పైనీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఆమెను ఎంఈఓ దాస్ ప్రసాద్, హెచ్ ఎం రాఘవాచారి, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి తాత పూడి సురేష్ బాబు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రఘురామయ్యకు నివాళులర్పించిన వేగేశన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం దర్సి పెద్ద మస్తాన్ నగర్‌కు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు తోట రఘురామయ్య అకాల మరణానికి చింతిస్తూ వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తోట నారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివా సరెడ్డి, మందపాటి ఆంధ్రెయ, అంకాల శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికార పార్టీ నాయకుల అండదండలతో భూమి ఆక్రమించారని చెప్పడం అవాస్తవం

## న్యాయవాది ఉడుముల లక్ష్మిరెడ్డి



పొదిలి, మేజర్‌న్యూస్: అధికారపార్టీ అండదండలతో భూ ఆక్రమణకు పాల్పడ్డారని వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలు అవాస్తవమని ప్రముఖ న్యాయవాది ఉడుముల లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు. తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అందుకు సంబంధించిన పూర్తి వివరాలను ఆధారాలతో తెలియజేశారు. 1965వ సంవత్సరంలో తన తండ్రి ఉడుముల నరసారెడ్డి చినారికట్ల గ్రామ సర్వే నెంబర్ 78/2 లో ఒక ఎకరం భూమిని కొనుగోలు చేశారన్నారు. తన తండ్రి మరణానంతరం తనతో పాటు తన సోదరుడు ఉడుముల దశరథ రామిరెడ్డి అనుభవిస్తు న్నామని చెప్పారు. 2021వ సంవత్సరంలో ఉడుముల జగన్మోహన్‌రెడ్డి మా భూమిని ఆక్రమించుటకు ప్రయత్నించగా పొదిలి జూనియర్ సివిల్ కోర్టులో దావా వేసి ఇంజక్షన్ ఉత్తర్వులు పొంది అనుభవిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ఉడుముల జగన్మోహన్ రెడ్డి తమ భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తుండగా ఆ మేరకు కొనకనమిట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేయగా కేసు రిజిస్టర్ చేశారన్నారు. అయితే ఈనెల 19వ తేదీన ఉడుముల జగన్మోహన్ రెడ్డి తాము అధికార పార్టీ నాయకుల అండదండలతో భూమిని ఆక్రమించా మని వివిధ వార్తా పత్రికల్లో తప్పుడు కథనాలు రాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. 2021 వరకు ఉడుముల జగన్మోహన్ రెడ్డి హైదరాబాదులో వ్యాపారాలు చేసుకుంటూ ఇక్కడికి వచ్చి అందరి భూములను కబ్జా చేస్తున్నారని, ఈ క్రమంలో తమ భూమిని కూడా ఆక్రమించుకునేందుకు ప్రయ త్నాలు చేస్తున్నారన్నారు. ఉడుముల జగన్ మోహన్ రెడ్డి విషయం చిన్నారికట్ల గ్రామంలో ఎవరిని అడిగిన చెబుతారన్నారు. తమకు ఎవరి భూమి ఆక్రమించుకోవాల్సిన అవసరం లేదని చెప్పారు. గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్, మాజికొనకనమిట్ల మండల టిడిపి అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డిలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకుల అండదండలతో భూమిని ఆక్రమించారని చెప్పడం అవాస్తవమన్నారు. తెలుగుదేశం పార్టీకి,ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు.



## పోషణ పక్వాడ నిర్వహణ

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు దూబగుంట 1 అంగన్ వాడి సెంటర్ నందు సీడీపీఓ శర్మిష్ట ప్రకాశం ఆదేశాల మేరకు "పోషణ పక్వాడ" కార్యక్రమం నిర్వహించిన అంగన్ వాడి సూపర్వైజర్ లక్ష్మీ దేవమ్మ నిర్వహించడం జరిగింది. ఆమె. గర్భవతుల సంరక్షణ, అన్నప్రాసన,కొరకు గర్భవతుల గృహాలు సందర్శించి వివరాలు నమోదు చేసుకుంటూ,పోషణ విలువలు కలిగిన ఆహారం తీసుకోవటం వలన కలుగు లాభాల గురించి తెలియజేస్తూ, పోషక ఆహారం లోపం ఉన్న పిల్లలకు ఎలాంటి ఆహారం అందించాలో చూడాలని తెలియజేసినారు, పోషణ ట్రాకర్ యాప్ లో ఎప్పటికప్పుడు వివరాలు నమోదు చేసుకుంటూ, బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి వారికి సరైన పోషకాహారం అందేలా చూడాలని, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం గురించి పిల్లల తల్లులకు వివరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మాధవి, బేబీ ఝాన్సీ, స్వాతి, అనూష, సునీత, అంగన్వాడి చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 14వ రోజు పోషణ్ పక్వాడ




చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని చీమకుర్తి సెక్టార్లో గోనుగుంట సచివాలయంలో చిన్న రావిపాడులో, మంచికలపాడులో 14వ రోజు పోషణ్ పక్వాడ కార్యక్రమం సోమవారం కొనసాగింది. బాలికల కోసం ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించడంపై పోస్టర్ మరియు నినాదాల పోటీలు అంగన్వాడి సెంటర్లో పండ్లు మరియు కూరగాయల దినోత్సవం పిల్లలు, కుటుంబాలు ఆరోగ్యకరమైన స్నాక్స్ తెచ్చుకుని పంచుకోవాలని ప్రోత్సహించడం ఎస్ఏఎం, ఎంఏఎం పిల్లల ఇళ్లకు వెళ్లి గృహ సందర్శన చేసి వారిని తదితరులుకి పంపడం గురించి తెలియజేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ కె.ప్రమీల, కె.దేవసేన, ఆర్.పిచ్చమ్మ, కిషోర్ బాలికలు తల్లులు అంగన్వాడి వర్కర్లు అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయ యాంత్రికరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



పొదిలి, మేజర్‌న్యూస్: రైతులు ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ యాంత్రికరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు కే.బాలాజీనాయక్ అన్నారు. సోమవారం వ్యవసాయ యాంత్రికరణ కింద దరఖాస్తు చేసుకున్న రైతులకు 9చెక్కల పరికరాలను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో వ్యవసాయ యాంత్రీకరణ క్రింద 37మంది రైతులు 47పరికరాలకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ జైనులాబ్దిన్, మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి సేవా సమితి ప్రారంభం



కనిగిరి, మేజర్‌న్యూస్: శ్రీ సద్గురుసాయి సేవ సమితి (కనిగిరి) స్వచ్ఛంద సంస్థను కృష్ణాజిల్లా గూడూరు ఆశ్రమంలో సోమవారం బాబా స్తూపం ప్రారంభం సందర్భంగా శ్రీ రామ్ రతన్ బాబా ఆశీస్సులతో శ్రీ విశ్వధానంద భారతి మాతాజీ తమ అమృత హస్తములతో ఆవిష్కరించారు. ఈ సంస్థ ద్వారా బాబా తత్వ ప్రచారము, సేవా కార్యక్రమాలు నిర్వహించి అభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు మానుగుంట మహీధర రెడ్డి, ముక్కు కాశి రెడ్డి, ప్రకాశం జిల్లా సాయి మందిరాల ట్రెజరర్ దేవకి సుబ్రహ్మణ్యం, సాయిబాబా ఆలయ ట్రెజరర్ ముచ్చర్ల ధర్మారావు, ముక్కు బాలకృష్ణారెడ్డి, బ్రహ్మయ్య స్వామి, బాబా ఆలయ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, సింగరాజు మాలకొండ ఈశ్వరరావు, వాగిచర్ల వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## ఉత్తమ ఎన్‌సిసి కేడెట్‌గా అవార్డు పొందిన ప్రకాశం విద్యార్థిని



కందుకూరు, మేజర్‌న్యూస్: 24(ఏ) బెటాలియన్, నెల్లూరు, ప్రకటించిన ప్రకారం, ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల, కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన చివరి సంవత్సరం బి.టెక్ విద్యార్థిని పి. సాయి లక్ష్మి ప్రియంవద – ఫైరింగ్, డ్రిల్ టెస్ట్, రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి, ఉత్తమ ఎన్.సి.సి కేడెట్ అవార్డును గెలుచుకున్నారు. ఈ ఘనతను ప్రకాశం కళాశాలలో ఉన్న 34(ఏ) బెటాలియన్, ఎన్.సి.సి, ఒంగోలు కేడెట్‌గా సాధించారు. ఈ సందర్భంగా ఆమెకు రూ.4500 నగదు బహుమతిని లెఫ్టినెంట్ కల్నల్ మోహన్.వి, సుబేదార్ మేజర్.పుష్పరాజ్.కె.యం చేతుల మీదుగా అందజేశారు. ప్రియంవద అందించిన ఈ ఘనత విద్యార్థులకు ఉత్తేజాన్ని కలిగిస్తుందని హర్షం వ్యక్తపరిచారు. తమ కళాశాల ఎన్.సి.సి కేడెట్లలో నైతిక విలువలు, నాయకత్వ నైపుణ్యాలు, క్రమశిక్షణను పెంపొందించే విధంగా శిక్షణ అందించబడు తుంది. ప్రియంవద ఈ విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని ప్రిన్సిపాల్ డా. సి.హెచ్.రవి కుమార్ పేర్కొన్నారు. ప్రియంవద పోటీల్లో ప్రదర్శించిన ప్రతిభ 34(ఏ) బెటాలియన్‌కే గౌరవాన్ని తీసుకువచ్చిందని ఎన్.సి.సి కోఆర్డినేటర్ ఎస్.ఎన్. మీరావలి పేర్కొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, విద్యార్థులు ఆమెను హృదయపూర్వకంగా అభినందించారు. ఈ విజయం విద్యార్థులలో ఎన్.సి.సి పట్ల ఆసక్తిని పెంపొందించే దిశగా ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది.

## జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని మోడల్ స్కూల్ వద్ద జగనన్న కాలనీ లేఔట్‌లో మౌలిక వసతులు కల్పించాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ గృహ నిర్మాణ శాఖ డిఈ కోటిరెడ్డికి సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ వద్ద గల హౌసింగ్ కాలనీలో 1300 మందికి గతంలో ఇళ్ల స్థలాలను కేటాయించారని, అందులో 300మంది ఇప్పటికే గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోగా, మరో 300 గృహాలు నిర్మాణంలో ఉన్నాయ న్నారు. మోడల్ స్కూల్ వద్ద నుండి కాలనీ లేఅవుట్ వరకు రోడ్డు మరమ్మతు పనులు చేయించి, వినియోగంలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ లేఅవుట్ కాలనీలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, సమస్యను పరిష్కరించడంతోపాటు, విపరీతంగా పెరిగిపోయిన పిచ్చి మొక్కలు, చిల్ల చెట్లను తొలగించేందుకు జంగిల్ క్లియరెన్స్ చేయించే విధంగా ప్రతిపాదనలు పంపి, అనుమతులు రాగానే జగనన్న కాలనీని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సానుకూలంగా స్పందించిన డిఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## కారంచేడులో ట్రాక్టర్ బోల్తా



చీరాల(కారంచేడు), మేజర్‌న్యూస్: కారంచేడు అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడిన ఘటన పర్చూరు నియోజకవర్గ కారంచేడు వద్ద చోటు చేసుకుంది. చీరాల నుండి పర్చూరు వైపుకు వేరుశనగలోడుతో వెళుతున్న ట్రాక్టర్ కారంచేడు శివారులో ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో రహదారిపై వేరుశనక్కాయల మూటలు చెల్లాచెదురుగా పడిపోయాయి. ప్రమాదం సమయంలో డ్రైవర్‌తో సహా మరో ఇద్దరు ట్రాక్టర్ మీద ప్రయాణిస్తున్నారు. ఎవరికీ ఎటువంటి గాయాలు కాకుండా సురక్షితంగా బయట పడ్డారు. ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

## ఎస్పీ బాలు విగ్రహావిష్కరణ ఆహ్వానపత్రం ఆవిష్కరణ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: శ్రీ అభయ కళారాధన సేవా సంస్థ మరియు అభయ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్. మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీ గానగంధరుడు పద్మభూషణుడు స్వర్గీయ డాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహ ఆవిష్కరణ ఆహ్వాన పత్రికను సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి పూర్ణచంద్రరావు, కౌన్సిలర్లు బి.వెంకట్రావు, పి.గంగయ్య, టి.బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో మహిళా కండక్టర్‌కు గుండెపోటు



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నుండి కందుకూరు వెళు న్న ఆర్టీసి బస్సు ముత్తరాజుపాలెం సమీపంలోకి వచ్చేసరికి కండక్టర్ ఏవీఎస్ లక్ష్మికి గుండెపోటు వచ్చి బస్సులోనే కుప్పకూలి పోయింది. కండక్టర్‌కు ప్రయాణికులు సిపిఆర్ చేస్తుండగా బస్సు డ్రైవర్ బస్సును ఎక్కడ ఆపకుండా పొన్నలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అంబులెన్సులో కనిగిరి తరలించారు.

# కన్నుల విందుగా శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి రథోత్సవం



మార్కాపురం, మేజర్‌న్యూస్:పట్టణంలో వెలసిన శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం స్వామి వారి రథోత్సవ వేడుకలు విందుగా వైభవంగా నిర్వహించారు. ఈబ్రహ్మోత్సవాల సందర్భంగా పట్ట ణానికి విచ్చేసినటువంటి భక్తులకు, పలు వ్యాపార సంస్థల వారు, స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తిగతంగా తమ సొంత నిధులతో భోజన వసతి, అల్పాహార విందులు, మజ్జిగ ప్యాకెట్లు, మంచినీరు, అందించారు. అలాగే ప్రతి ఏటా నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ కొప్పరపు రీడింగ్ నిలయం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ బ్రహ్మోత్సవాలలో రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ రథోత్సవ వేడుకలలో పట్టణంలోని, సుదూర ప్రాంతాల ప్రజలు వేలాది సంఖ్యలో పాల్గొని వారి మొక్కులు తీర్చుకున్నారు. ఈ రథోత్సవ వేడు కలలో ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా డీఎస్పీ నాగరాజు ఆదేశాల ప్రకారం మార్కాపురం సిఐ సుబ్బారావు పర్యవేక్షణలో మార్కాపురం పట్టణ ఎస్సైలు సైదా బాబు, రామ్మోహన్‌రావు, మార్కాపురం రూరల్ ఎస్ఐ అంకమరావులు తమ సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

**రథోత్సవంలో ఎమ్మెల్యే దామచర్ల, ఎంపి మాగుంట**

శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవంలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఘన స్వాగతం పలికారు.





## పిల్లల్లో నైపుణ్యత పెంపుపై ప్రత్యేక చర్యలు

### పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్నటువంటి పిల్లల్లో నైపుణ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో ఐటిసి వారు అందచేసిన అసెస్మెంట్ టూల్ కిట్,హబ్ అంగన్‌వాడీ మాడ్యూల్స్, పోస్టర్స్, బ్రోచర్స్, క్లాస్ మేనేజ్మెంట్ మెటీరియల్‌ను సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. ఈ మెటీరి యల్‌ను జిల్లాలోని అన్నీ అంగన్వాడీ కేంద్రాలకు అందచేయడం జరుగు తుంది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి శ్రీమతి హేన సుజన, ఐటిసి ప్రతినిధులు వెంకటలక్ష్మి, హరిణి, సార్డ్స్ ప్రతినిధులు సునీల్ పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు: మంత్రి గొట్టిపాటి

సంతమాగులూరు మేజర్‌న్యూస్: గ్రామస్థాయిలో పాఠశాలల అభివృద్ధి మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా విద్యాభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు మండలంలోని చవిటి పాలెం గ్రామంలో సుమారు పది లక్షల రూపాయలతో నిర్మించిన విలేజి పార్కును ఆయన ప్రారంభించారు సమాజంలో విద్యను అభివృద్ధి చేస్తే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని లక్ష్యంతో రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయుల నియామకానికి పెద్దపీట వేస్తున్నారని సమాజంలో విద్యతో అన్ని సాధ్యమవుతాయని మంత్రి గొట్టిపాటి అన్నారు. చవిటి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 70 లక్షలతో నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాలను ఆయన ప్రారంభించారు రాష్ట్రంలో ఇప్పటికీ 12సార్లు ఉపాధ్యాయ నియామ కానికి డీఎస్సీ పరీక్షలు నిర్వహించగా అందులో సుమారు 10 డీఎస్సీ పరీక్షలను నిర్వహించి ఉపాధ్యాయులను నియమించిన ఘనత టిడిపి జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యమైందని ఆయన అన్నారు. అంతకుముందు గ్రామంలో 30లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు రాష్ట్రంలో ప్రభుత్వం ప్రస్తుతం 16'347 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసిందని విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ఉపాధ్యాయ వృత్తిని అగౌరపరిచి వారిని మానసికక్షోభకు గురి చేసిన గొప్పదనం గత వైసిపి ప్రభుత్వానికి చెందిందని ఆయన విమర్శించారు. విద్యాశాఖమంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థ గాడిలో పడిందని వారికి సముచిత స్థానం కల్పించామని ఆయన అన్నారు. అనంతరం ఎరుపుల్లో జరిగిన ఉపాధ్యాయులు పరిమి కోటేశ్వరరావు పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ కే రవిబాబు ఎండిఓ జ్యోతిర్మయి ఎంపీపీ ఇనుబర్ల ఎల్లమంద బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి సంతమాగులూరు ఏఎంసి చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబు మాజీ ఎంపీపీ సన్నె బోయిన ఏడుకొండలు అట్లా పెద్ద వెంకటరెడ్డి కంచేటి మురళి పసుపులేటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాదర్బార్‌లో భారీగా వినతులు

**– అర్జీదారుల సమస్యలను నేరుగా తెలుసుకున్న కలెక్టర్ వెంకట మురళి, ఎమ్మెల్యే మాలకొండయ్య**



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల మున్సిపల్ కార్యాలయం వేదిక సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి భారీగా వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ వెంకట మురళి, ఎమ్మెల్యే మాలకొండయ్య కలిసి ప్రజల నుంచి నేరుగా అర్జీలు అందుకొని వారి సమస్యల పరిష్కారానికి భరోసానిచ్చారు. కలెక్టర్ వెంకట మురళి మాట్లాడుతూ ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా నియో జకవర్గ స్థాయిలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామ న్నారు. అందులో భాగంగా తొలితగా చీరాల నియోజక వర్గంలో నిర్వహించి ఎమ్మెల్యే సమక్షంలో ప్రజల సమస్య లను అర్జీ రూపంలో అందుకోవటం జరిగిందని చెప్పారు. చీరాల శాసనసభ్యులు ఎంఎం కొండయ్య మాట్లాడుతూ చీరాల నియోజకవర్గ కేంద్రంలో ప్రజా సమ స్యల పరిష్కార వేదిక నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలకు జిల్లా స్థాయి అధికారులు రావడం వల్ల సమస్యలు వెంటనే పరిష్కారం పరిష్కారం అవుతాయని చెప్పారు. చీరాల నియోజకవర్గంలో ఖాళీ భూములను గుర్తించి పేద ప్రజలకు ఇంటిని స్థలాలు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. అనంతరం జిల్లాస్థాయి అన్ని శాఖల అధికారుల తో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ వెంకట మురళి ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీకి సాధ్యమైనంత త్వరగా పరి ష్కారం చూపాల న్నారు. అర్జీదారుల పట్ల దురుసుగా ప్రవర్తించకుండా అధికారులు బాధ్యతాయుతం గా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధమాధవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ, జిల్లాసాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, చీరాల తాసిల్దార్ గోపికృష్ణ, వేటపాలెం తహసీల్దార్ పార్వతి, చీరాల మెప్మా సీఎంఎం డొక్కా చిన్న కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు కూటమి సర్కారు తీపి కబురు

**– ఉపాధ్యాయుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్**
**– చంద్రబాబు మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**



దర్శి, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి జగన్ గత ఐదేళ్లులో ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయకుండా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలకు తెరలేపరని వాటిని యువత తిప్పి కొట్టాలని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా మరో హామీని కూటమి సర్కారు అమల్లోకి తెచ్చిందని, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రలో డీఎస్సీ ప్రకటిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని 10 నెలల కూటమిపాలనాలో అమలు చేసి చూపిస్తు రాష్ట్రంలో మెగా డీఎస్సీ ప్రకటన చేశారుఅన్నారు. 16347 టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయడం నిరుద్యోగ యువతకు పెద్ద ఊరటగా చెప్పవచ్చు. అదేవిధంగా విద్యకు ప్రోత్సా హంగా నిలుస్తుందని డాక్టర్ లక్ష్మి వివరించారు. గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయకపోవడం నిరుద్యోగులను మోసం చేయడమే అన్నారు. అయితే మెగా డీఎస్సీని చూసి ఓర్వలేక వైసీపీ సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారాలకు తెరలేపారని వీటిని తిప్పి కొట్టాలని డాక్టర్ లక్ష్మి పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్య పట్ల ఉన్న మక్కువ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో మొత్తం ఆయన ముఖ్యమంత్రి గా చేసిన మూడు పర్యా యాలు కాలంలో 1 లక్ష, 97 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసిన మహా నాయకుడు అని ఆమె కొనియా డారు. అయితే వైసీపీ మాత్రం ఒక్క ఉపాధ్యాయ పోస్టు భర్తీ చేయకపోగా ఉపాధ్యా యులను ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. ఉపాధ్యాయులను వైన్ షాపులకు కాపలాదారులుగా, నాడు నేడు పేరుతో మరుగుదొడ్లను శుభ్రపరచాలని ఇలా అనేక అవమానాలకు గురిచేసార న్నారు. ఒకటో తారీకు శాలరీ ఇచ్చిన రోజే లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఇలాంటి కార్యక్రమాలు అన్నిటికీ స్వస్తి చెప్పి ఉపాధ్యాయులను విద్యా ప్రమాణాలు పెంచేందుకు మాత్రమే ఉపయోగిస్తూ కచ్చితంగా ఒకటో తారీఖున జీతం ఇస్తున్నాం కూటమి సర్కార్ నిబద్ధత దీనిని చూసే ఓర్వలేక వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని డాక్టర్ లక్ష్మీ వివరించారు. మెగా డీఎస్సీ ప్రకటించినందుకు నిరుద్యోగులు తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌కి, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి, డాక్టర్ లక్ష్మి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# వక్ఫ్ సవరణ చట్టంపై కరపత్రాల ఆవిష్కరణ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: వక్ఫ్ అనేది ఇస్లామిక్ చట్టం ప్రకారం ఇవ్వబడిన , తిరిగి ఇవ్వలేని దాతృత్వ నిధి అని ఇస్లాం చట్టం ప్రకారం మతపరమైన, దాతృత్వ కారణాల కోసం ఇచ్చే అన్ని దానాలు వక్ఫ్ కింద పరిగణింపబడతాయని, 2013 చట్టం ప్రకారం వక్ఫ్ బోర్డు ఏరకమైన పరిశీలన లేకుండా ఏకపక్షంగా వక్ఫ్ ఆస్తులుగా ప్రకటించుకోవచ్చని దీనివలన ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులను వక్ఫ్ ఆస్తులుగా ప్రకటించడం వల్ల అనేక న్యాయపరమైన సమస్యలు, సామాన్యులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అందువలన వక్ఫ్ ఆస్తులపై జవాబుదారీతనం, మెరుగుపరచి



ఇష్టం వచ్చినట్లు ఆస్తులు స్వంతం చేసుకోవడాన్ని నిరోధించడానికి, వక్ఫ్ బోర్డు కు వచ్చే ఆదాయాన్ని కొంత మంది బడా బాబులకు కాకుండా ఆర్థికంగా వెనుకబడిన ముస్లింల అభ్యున్నతికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని బీజేపీ మైనారిటీ విభాగ జిల్లా నాయకురాలు షేక్ రేష్మా అన్నారు. ప్రతిపక్షాలు ఓటుబ్యాంకు రాజకీయాలు చేస్తూ సమాజంలో వైషమ్యాలు సృష్టిస్తూ దేశంలో అశాంతి రేకెత్తించాలని కుట్ర చేస్తుందని, అందువలన ముస్లిం వర్గాలలో దీనిపై అవగాహన కొరకు కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహిస్తామని మైనారిటీ విభాగ జిల్లా కన్వీనర్ షేక్ కరిముల్లా, షేక్ నూర్జహాన్, జిల్లా అధ్యక్షులు కొండముది బంగారు బాబు ల చేతులమీదుగా కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, రూరల్ అధ్యక్షులు బ్రహ్మాండం బాల నారాయణ, నక్కా పేరిరెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షుడు మామిడి రమేష్ కుమార్, యువమోర్చా అధ్యక్షుడు నాళం నరేష్, బాబూ నాగేంద్ర, నరాలశెట్టి శ్రీనివాస్, గుగ్గిలం శ్రీను, నటరాజన్, తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ ర్యాలీ




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని హైస్కూల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల ఆధ్వర్యంలో స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. హైస్కూల్ హెచ్‌ఎం ఎం.ప్రమోద ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలలలో ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులను స్థానిక హైస్కూల్లో ఆరవ తరగతిలో చేర్పించేందుకుగాను ఉపాధ్యాయ బృందం వారి తల్లిదండ్రులను చైతన్యపరిచారు. స్థానిక హైస్కూల్‌లో 53 మంది విద్యార్థులను ఆరవ తరగతిలో చేర్పించారు. ఎంఈఓ డి.వెంకా రెడ్డి మాట్లాడుతూ బడి బయట పిల్లలందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశ నిమిత్తం పంపిణీ చేశారు. పాఠశాలలో గల సదుపాయాలు, ప్రగతి తదితర సౌకర్యాలపై ఎంఈఓ వెంకా రెడ్డి, హెచ్‌ఎం ప్రమోద ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రతిరోజు తడి పొడి చెత్త సేకరణ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామాలలో ప్రతిరోజు తడి పొడి చెత్త సేకరణ చేయాలని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండలం దమ్మన్నవారి పాలెం గ్రామంలో సంపద సృష్టి కేంద్రంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంపై పిట్టలవానిపాలెం మండలంలోని 14 గ్రామాలలోని కార్యదర్శులు,క్లాప్ మిత్ర,షెడ్ మిత్రలకు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గురపసాల వెంకటేశ్వరమ్మ, కర్లపాలెం, పిట్టలవాని పాలెం ఈ ఓ పి ఆర్ డి లు ఐనంపూడి శ్రీనివా సరావు, ఏలీషాబాబు ,క్లాప్ మిత్రలు, షెడ్ మిత్రలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎన్రోల్మెంట్ డ్రైవ్



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మద్దిరాలపాడు గ్రామంలో మండల విద్యాశాఖాధికారుల ఆధ్వర్యంలో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగినది. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి బడి ఈడూ పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్య, ఇంగ్లీష్ మీడియం బోధన, సర్వేపల్లి రాధా కృష్ణ విద్యార్థి మిత్రలో భాగంగా టెక్ట్స్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్, బూట్లు, సాక్సులు, డిక్షనరీలు వంటివి ఉచితంగా అందించడం జరుగుతుందని ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో యంఇఓలు టి.రవి, ఈ.వి.రమణయ్య, ప్రధానోపాధ్యాయులు ఉమ్మనేని రామారావు, కరిముల్లా, ఉపాధ్యాయులు, అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పకృతి వ్యవసాయంపై అవగాహన అవసరం



రేపల్లె, మేజర్‌న్యూస్: పశువులను వ్యవసాయంలో అనుసంధానం చేస్తూ రైతులు సొంత విత్తనాలు దేశవాళీ విత్తనాలకు ప్రాధాన్య ఇవ్వాలని రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏ.డి. ఏ) ఆర్ విజయ బాబు సూచించారు. సోమవారం మండల ప్రజా పరిషత్ నందు రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రకృతి వ్యవసాయం విభాగం పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏడిఏ విజయ్ బాబు మాట్లాడుతూ జీవ ఉత్ప్రేరకాలు ఉపయోగించి నేలలోని సూక్ష్మజీవులను ప్రేరేపించడం ద్వారా కషాయాలను వాడడం ద్వారా భూమి సారవంతం అవుతుందని తెలిపారు. ఎటువంటి కృత్రిమ ఎరువులు పురుగు మందులు శిలీంద్ర నాశకాలు కలుపు మందులు వాడకూడదు అన్నారు. ఈ విధంగా ప్రకృతి వ్యవసాయం చేయడం వలన వ్యవసాయ పెట్టుబడులను తగ్గించుకొని నికరాదాయం పెంచుకోవచ్చు అలానే ఆరోగ్య పరిరక్షణకు, భూసార పరిరక్షణకు,పర్యావరణ పరిరక్షణకు రైతులందరూ దోహదపడాలని వివరించారు. కావున రైతులందరూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉప్పుడి గ్రామ అభ్యుదయ రైతు శ్రీమన్నారాయణ తన అనుభవాలను ప్రకృతి వ్యవ ప్రకృతి వ్యవసాయం మీద వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ వరదానమ్మ, ఏ ప్రసాద్,పి వినయ్, గ్రామ వ్యవసాయ సహాయకులు, రేపల్లె మండలంలో గల యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## వృక్ష సంరక్షణ అందరి బాధ్యత: తహాశీల్దార్ శ్రీ చరణ్



అద్దంకి, మేజర్‌న్యూస్: వృక్ష సంరక్షణ మన అందరి బాధ్యత అని తహసిల్దార్ శ్రీ చరణ్ అన్నారు. ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా పర్యావరణ ప్రేమికులు రోటరీ మాజీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు సౌజన్యంతో రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో తహసిల్దార్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గల వృక్షాలకు నీటిపాదులను తయారు చేసి ట్యాంకర్లతో నీటిని పోసి సంరక్షించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తహసిల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవడం ద్వారా మానవుడికే కాదు జీవకోటి మొత్తానికి మేలు జరుగుతుందని ఈ విధమైన ఎండాకాలంలో చెట్లకు నీటిపాదు లు ద్వారా నీటిని నిల్వ చేయడం వృక్షములకు ఎంతో పట్టును ఇస్తుందని తద్వారా వృక్ష రక్షణకు మేలు జరుగుతుందని అన్నారు. పర్యావరణ ప్రేమికులు మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రతి ఒక్కరూ వృక్ష రక్షణ చర్యలు చేపట్టాలని , పుడమి తల్లికి ఇబ్బంది లేనివిధంగా అభివృద్ధి జరగాలని, ప్లాస్టిక్ నిషేధం పూర్తిగా అమలు జరగాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరిత్రి రక్షణ విషయమై ప్రజలతో మమేకం కావాలన్నారు. అప్పుడే ఆరోగ్యమైన సమాజం సిద్ధిస్తుందని, వీటికి విరుద్ధంగా వెళ్ళినప్పుడు భూకంపాలు, అతి వృష్టి, అనావృష్టి, పెనుముప్పులకు మానవుడే కాదు జీవ రాశి మొత్తం బలికాక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, డాక్టర్ యు దేవపాలన, మల్లాది శ్రీనివాసరావు, చందూరి మురళి సుధాకర్, మల్లాది శ్రీనివాసరావు ,ఏఎస్ఓ అమర్నాథ్, తాళ్లూరు బాబురావు, జ్యోతి చంద్రమౌళి ,పవన్ ,లక్ష్మారెడ్డి, శ్రీను, శివ మొదలవారు పాల్గొన్నారు.

## మండలంలో ప్రాథమికోన్నత పాఠశాలలు కొనసాగించాలి: ఎపిటీఎఫ్ వినతి




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని ప్రాథమికోన్నత పాఠశాలలను యధావిధిగా కొనసాగించాలని మండల ఎపిటీఎఫ్ నాయకులు సోమవారం ఎంఇఓ ప్రసాదరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎపిటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ జిల్లాలో 57యూపీ పాఠశాలలు ఉండగా కేవలం మండలంలోని యుపి పాఠశాలలను డిగ్రేడ్ చేయడం అన్యాయమని మండలంలోని అన్ని యుపి పాఠశాలలు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతేకాకుండా యుపి పాఠశాలలను డిగ్రేడ్ చేయడం వలన విద్యార్థులు డ్రాప్ అవుట్స్ అవుతారని ప్రభుత్వ నిబంధనల ప్రకారం హైస్కూలు మూడు కిలోమీటర్ల దూరం ఉన్నట్లయితే యుపి స్కూల్ ఉంచాలని ఉన్న అధికారులు పట్టించుకోకుండా పాఠశాల విద్యాకమిటీల అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోకపోవడం అన్యాయమని మండలంలో యుపి పాఠశాలలు కొనసాగించాలని అనితెలిపి ఎంఇఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిటీఎఫ్ నాయకులు షేక్ నాయబ్ రసూల్, తోట శ్రీనివాసులు, జె.యస్.ఆనంద్ బాబు, పి.మాలకొండయ్య, జి.రామకృష్ణ, డి.సుబ్బారాయుడు తదితరులు ఉన్నారు.

## తాగునీటి సరఫరాకు అంతరాయం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు గ్రామంలోని 6,7వార్డు ల నందు వెల్లటూరు కాలువ ప్రక్కన తెనాలి సారమ్మ ఇంటి దగ్గర మరియు మోటార్ షెడ్ ప్రక్కన ఉన్న మెయిన్ పైప్ లైన్ పగిలి పోవడం వలన రెండు రోజులపాటు తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని గ్రామ సర్పంచ్ దారా రవికిరణమై సోమవారం తెలిపారు.పంచాయతీ పిడబ్ల్యుసి సిబ్బందితోపైపులైను రిపేర్ పనులను మొదలు పెట్టడం జరిగినదన్నారు.ఈ పనులను పంచాయతీ సెక్రెటరీ కోట శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పర్యవేక్షిస్తున్నారన్నారు.కావున దళితవాడలోని సంపు దగ్గర వాటర్ ట్యాంక్, కూరగాయల మార్కెట్ వాటర్ ట్యాంక్,అద్దేపల్లి వాటర్ ట్యాంక్ మరియు కొత్త ట్యాంక్ ద్వారా సరఫరాజరిగే ఏరియాలకు మంగళవారం నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.ఈ విషయాన్ని గ్రామ ప్రజలు గమనించి సహకరించాలని ఆమె కోరారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్:బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని వాటిని అరికట్టాలని తహశీల్దార్ సుందరమ్మ అన్నారు.కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయ సమావే శపు హాలులో బాల్య వివాహాలపై ఉపాధ్యాయులు, కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, పిహెచ్‌సి వైద్యులు గోపీనాథ్ ,జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, ఎంఈఓ మనోరంజని, ప్రధానో పాధ్యాయులు విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## స్మశాన వాటికకు స్థలం సేకరణ



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలో బి.నిడమానూరు గ్రామంలోని అంబేద్కర్ కాలనీ,మరియు క్రిస్టియన్ కాలనీ ప్రజలకు నూతన స్మశాన స్థలం ఏర్పాటు కోసం, స్థలం సేకరణ చేస్తున్నట్లు గ్రామ కూటమి నాయకులు తెలిపారు. అందులో భాగంగా సోమవారం వీఆర్‌ఓ భూపతి చంద్రమోహన్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సర్వేయర్ సుధీర్ కుమార్ కొల తలు తీసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థుల అవసరాల మేరకు సంతనూ తలపాడు ఎమ్మెల్యే బీఎన్. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు అంబేద్కర్ కాలనీకి 1 ఎకరా 20 సెంట్లు, క్రిస్టియన్ కాలనీకి 1 ఎకరా చొప్పున స్మశాన వాటిక స్థలానికి సంభందించి రెవిన్యూ అధికారులు సోమవారం కొలతలు తీసుకున్నారు. కాగా గ్రామంలో స్మశాన వాటిక స్థలం కేటాయింపు ప్రక్రియ పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని రెవిన్యూ అధికారులు తెలి పారు. ఈ సందర్భంగా సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్. విజయ్ కుమార్ కు గ్రామ పెద్దలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే యర్ సుదీర్ కుమార్, వీఆర్‌ఓ చంద్రమోహన్, వీఆర్‌ఏ భరత్, సహాయకులు నవీన్,గ్రామ కూటమి నాయకులు మరియు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## 26న విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



అద్దంకి, మేజర్‌న్యూస్: విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక ఈనెల 26వ తేదీన జరుగుతుందని అద్దంకి యూనిట్ బాధ్యులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అద్దంకి యూనిట్ సమావేశం అద్దంకి విశ్రాంత ఉద్యోగుల భవనంలో సోమవారం జరిగింది. సమావేశానికి షేక్ మస్తాన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ ఎన్నికల నిర్వహణ విషయాలపై చర్చించడమైంది. ఏకాభిప్రాయంతో నూతన కార్యవర్గ ఏర్పాటు చేయడం మంచి సంప్రదాయమని మెజార్టీ సభ్యులు తెలియచేశారు. ఈ నెల 26వ తేదీ ఉదయం 10 గంటలకు పట్టణంలోని గీతా మందిరంలో నూతన కార్యవర్గం ఏర్పాటుకు సంబంధించి ఎన్నికల కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ ఎన్నికల్లో అద్దంకి యస్.టి.వో. పరిధిలోని అద్దంకి, పంగులూరు, కొరిశపాడు మండలాలకు చెందిన ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు పాల్గొనవలసి ఉన్నది. అందువల్ల పై ప్రాంతాల విశ్రాంత ఉద్యోగులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడానికి గీతా మందిరానికి హాజరై ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయడంలో భాగస్వామ్యం కావలసిందిగా నిర్వాహకులు కోరారు. ఈ సమావేశంలో అద్దంకి యూనిట్ బాధ్యులు షేక్ మస్తాన్, టి. కృష్ణయ్య, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, మారం కోటేశ్వరరావు, తేలుకుట్ల మురళీధరరావు, సి. హెచ్. అంజలీదేవి, బి. అంజయ్య, కె. సత్యనారాయణ, షేక్ గంజి సైదా తదితరులు పాల్గొన్నారు.

## గంగిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ సాగర్



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని పొదిలి రోడ్ లోని టిడిపి సీనియర్ నాయకులు అన్నారెడ్డి. గంగిరెడ్డి ఇటీవల మృతి చెందారు.గంగిరెడ్డి దశదిన ఖర్మ కార్యక్రమానికి దర్శి టీడీపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ హాజరు అయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుంబసభ్యులను టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఎ.యం.సి చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, బిజెపి నాయకులు తిండి నారాయణ రెడ్డి, రామకృష్ణ, చిన్న, పొదిలి రోడ్‌లోని టిడిపి నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# పోలీసులు పల్లె నిద్రకు విశేష స్పందన




నాగులుప్పలపాడు, మేజర్ న్యూస్: మండల పోలీసులు ఆది వారం నిడమానూరు గ్రామంలో నిర్వహించిన పల్లె నిద్రకు విశేష స్పందన లభించింది. పోలీసులు పల్లె నిద్ర అనేది ఒక మంచి కార్యక్రమం. పోలీసులు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలతో మమేకమై, వారి సమ స్యలను వినేందుకు, వారి విశ్వాసాన్ని గెలుచుకునేందుకు నిర్వహించే ఒక మహోన్నతమైన కార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా, గ్రామాల ప్రజలు పోలీసులపట్ల మరింత నమ్మకం కలిగి, వారికి సహకారం అందిస్తారు. అంతేకాకుండా, పోలీసులు నేరాలను ముందస్తుగా తెలుసుకునేందుకు వీల వుతుంది. అంతేకాకుండా ఈ కార్యక్రమం ద్వారా, పోలీసులు గ్రామ స్థుల సమస్యలను తెలుసుకో వడం, వారిలో చట్టాల పట్ల అవగాహన కల్పించడం, చిన్న విషయాలకు ఆవేశాలకు లోనుకాకుండా సమస్యలు పరిష్కరించుకోవాలని ప్రజలకు సూచి ంచడం జరుగుతుంది. అందు లో భాగంగా మండల పరిధిలోని బి.నిడ మానూరు గ్రామంలో ఆదివారం నాగులుప్పలపాడు పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వ హించారు. జిల్లా ఎస్పీ ఎఆర్.దామో దర్ ఆదేశాల మేరకు,ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు మరియు ఒంగోలు రూరల్ యెన్. శ్రీకాంత్ బాబు సూచనలతో నాగులుప్పలపాడు ఎస్సై బి.శ్రీకాంత్ తన సిబ్బందితో ఆదివారం రాత్రి బి.నిడమానూరు గ్రామంలో అంబేద్కర్ కాలనీలోని బడి సెంటర్ లో గ్రామస్థుల సమక్షంలో బస చేసి,శాంతిభద్రతల గురించి గ్రామపెద్దలతో చర్చించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ.. గ్రామీణ సమాజాలు మరియు చట్టం అమలు సంస్థల మధ్య అంతరాన్ని తగ్గించే ప్రయత్నం లో, ప్రకాశం జిల్లా పోలీసులు రాత్రులు జిల్లా ఎస్పీ ఎఆర్.దామోదర్ మార్గదర్శకత్వంలో 'పల్లె నిద్ర' అనే గ్రామ బస కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి వారి స్థానిక సమస్యలను అర్థం చేసుకుని, వివిధ నేరాలపై, ముఖ్యంగా సైబర్ నేరాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ చొరవ గ్రామీణ ప్రజలకు పోలీసింగ్ పట్ల నమ్మకాన్ని కలిగిస్తుందని మరియు వారి సహకారంతో పోలీసులు నేరాలను ముందుగానే గుర్తించడంలో సహాయపడుతుందని ఎస్సై శ్రీకాంత్ అన్నారు . నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని బి.నిడమానూరు గ్రామంలో ఎస్సై శ్రీకాంత్ ఈ కార్యక్ర మానికి నాయకత్వం వహించారు. గ్రామస్తులతో వారి సమస్యలను చర్చించి, సామాజిక వ్యతిరేక కార్యక లాపాలను నివారించారు. ఈ సమావే శంలో, నిఘా అవసరాన్ని ప్రజలకు ఆయన నొక్కిచెప్పారు. మరియు భద్రతను పెంచడానికి గ్రామస్తులు తమ ఇళ్ళు, వ్యాపార సంస్థలు, దేవాలయాలలో సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. పోలీసులకు నివేదించబడిన ఏవైనా సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించడంతోపాటు, అనుమానాస్పద కార్యకలాపాలను పోలీసులకు ధైర్యంగా ఫిర్యాదు చేయా లని గ్రామస్తులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు సర్పంచ్ తోపాటు యువకులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్‌లో కలెక్టర్‌కు అర్జీ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాల పురపాలక కార్యాలయం లో జరిగిన పి జి ఆర్ ఎస్ లో యానాది హక్కుల పోరాట సమితి, ఇతర గిరిజన సంఘాలు జిల్లా కలెక్టర్ కి అర్జీ అందించారు. అర్జీలోని వివరాలు ఇలా ఉన్నాయి. బాపట్ల జిల్లా రేపల్లె మండలం లోని చోడాయపాలెం పంచాయితీ బొబ్బర్లంక గ్రామం యానాది కాలనీ లోని నంబూరి పద్మ, భర్త అగ్ని, లు పీతల వేటకు తీసుకొని పోయి వారి కట్టు బానిసలు చేచి పీతల వేట పేరు తో లక్షలు సంపాదించుకొని యానాది ప్రజలకు స్టోర్ బియ్యం సరుకులు, బీడీలు, మందు కొరకు వారానికి రూ. 300/- ఇచ్చి పీతల వేట చేయగా, రోజుకు 5 కేజీల నుండి 10 కేజీల వరకు పట్టివ్వాలి. పనికి రోజూ వెల్లాలి. వెళ్లకపోయినా, పీతలు తగ్గినా, భార్య,భర్తలిద్దరిని కొట్టడం, తిట్టడం చేస్తున్నారని. వారికి ఇవ్వవలసిన డబ్బులు ఇవ్వక పోగా వారిని వేరేవాళ్లకి అమ్మటం జరుగుతున్నది. టీడీపి ప్రభుత్వం వచ్చిన తర్వాత యానాదులకు ప్రత్యేక ఆధార్ డ్రైవ్ లు పెట్టి, మొదట భర్త ఆధార్ దిగిన తర్వాత, భార్యను పంపించారు. వారు జిల్లా కలెక్టర్ ను కలిసి కంప్లైంట్ ఇచ్చిన తర్వాత రేపల్లె డి ఎస్పీ కి, ఆర్డివో విచారించి కేసు నమోదు చేయమని చెప్పగా, చౌడాయపాలెం ఎస్సై పీతల మాఫియాకు అనుకూలంగా మరల మేటర్ వ్రాసుకొని, వీరు నిరక్షరాసులు కావటంతో వారితో వేలిముద్ర వేయించుకొని ఎఫ్ఐఆర్ నమోదు చేశారు కానీ ఆ ఎఫ్ఐఆర్ లో ఎస్సి, ఎస్టీ కేసు నమోదు, వెట్టి చాకిరి, బందీలుగా ఉంచి కొట్టి నందుకు గాని పలు క్రిమినల్ సెక్షన్ లు పెట్టలేదు. వారి అరెస్ట్ కూడా చూపించలేదని పోలీస్ స్టేషన్ కు వెళ్లిన యానాది నాయకులతో సరైన సమాధానం చెప్పటలేదని, పీతల మాఫియా బాధితులను ఇంకా వెంబడిస్తూ, మీరుకట్టవలసిన డబ్బులు కడతారా లేదంటే మిమ్మల్ని మరల కిడ్నాప్ చేసి పీతల వేట చేయించుకుంటామని బెదిరించటం వలన బాధితులను కలెక్టర్ ని కలిసి మాకు వారి నుండి రక్షణ కల్పించి, న్యాయం చేయవలసిందిగా కోరగా, కలెక్టర్ స్పందించి బాధితులకు రక్షణ కల్పించి, న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. టీడీపి రాష్ట్ర నాయకులు, యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తిరువిధుల శంకర్ ప్రసాద్, ఆదివాసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్రెద్దుల ప్రసాదరావు, టీడీపి రాష్ట్ర అధ్యక్షులు కర్రెద్దుల సురేష్, జనసేన నాయకులు కారసాల రమేష్, యానాది సంక్షేమ సంఘం జిల్లా చైర్మన్ కొమరగిరి చెంచయ్య పాల్గొన్నారు .


## అనారోగ్యం కారణంగా రిక్షా కార్మికుడి మృతి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో ఆదివారం రాత్రి సూర్యలంక రోడ్డులో గుర్తుతెలి యని వ్యక్తి పడి ఉన్నాడని స్థానికులు పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటన స్థలానికి చేరుకొని ప్రైవేట్ అంబులెన్స్ ద్వారా బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు పోలీస్ సిబ్బంది. ఆసుపత్రిలో డాక్టర్ పరిశీలించి మృతి చెంది ఉన్నా డని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసు కుని విచారణ జరిపి షేక్ మస్తాన్ గా గుర్తించారు. మస్తాన్ రిక్షా కార్మికుడిగా జీవనం సాగిస్తుంటాడని 20 సంవత్సరముల క్రితం భార్య వదిలిపెట్టి వెళ్లిపో యిందని, బలహీనతపై ఫిట్స్ వస్తూ ఉంటాయని, మద్యానికి బానిసై అనారోగ్యం కారణంగా మృతి చెందారని తెలిపారు బాపట్ల పట్టణ పోలీస్ సిబ్బంది. బాపట్ల కోర్టులో వారి సమీప బంధువు విధులు నిర్వహిస్తున్నారని తెలుసుకొని వారికి సమాచారం అందించామన్నారు.

## రైజ్ కృష్ణ సాయి గ్రూప్‌లో విద్యార్థులకు ఉద్యోగాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపంలోని రైజ్ రైజ్ కృష్ణ సాయి గ్రూప్ కళాశాలలో ఇద్దరు విద్యార్థులు గ్రెన్ ఫుడ్ సిస్టమ్స్ కంపెనీకి ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ శిద్దా హనుమంతరావు తెలియచేశారు. గ్రెన్ ఫుడ్ సిస్టమ్స్, చెన్నై వారు రైజ్ కళాశాలలో ప్లేస్‌మెంట్ సెలెక్షన్స్ నిర్వహించారు. మొదటగా విద్యార్థులకు వ్రాత పరీక్ష నిర్వహించి అందులో ఉత్తీర్ణులైన విద్యార్థులను రెండవ రౌండ్‌కి ఎంపిక చేసి,



టెక్నికల్ టెస్ట్ నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు చివరగా హెచ్ఆర్ రౌండ్ నిర్వహించి తద్వారా తుది జాబితాను ప్రకటించారు. అందులో భాగంగానే ఇద్దరు విద్యార్థులు ఎంపికయినట్లు, వారికి వార్షిక వేతనం సుమారుగా రూ.4లక్షలు ఉంటుందని వారు 'సాఫ్ట్‌వేర్ డెవలపర్'గా తమ ఉద్యోగాన్ని నిర్వహించవలసి ఉన్నదని కళాశాల డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ రావు తెలియచేశారు. చైర్మన్ ఇస్కాల రంగమన్నార్ మాట్లాడుతూ రైజ్ కళాశాల వారు ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరము నుండే విద్యార్థులు కమ్యూనికేషన్, స్పీకింగ్ ఇంగ్లీష్ కంపిటీషన్స్, కోడింగ్, టెక్నికల్ లాంటి ఎన్నో శిక్షణ తరగతులను కరికులంలో ఒక భాగంగా చేసి శిక్షణ ఇస్తున్నామని విద్యార్థులు వాటిని అందిపుచ్చుకొని ఉద్యోగాలను పొందాలని విద్యార్థులకు సూచన ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మాకు ఉద్యోగాలను కల్పించినందులకు కళాశాల మేనేజ్‌మెంట్ వారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని, మాకు కళాశాలవారు ఇచ్చిన ఎన్నో రకాల ట్రైనింగ్స్ వల్లనే మాకు ఈ అవకాశము దక్కిందని తెలియచేశారు. కళాశాలట్రెజరర్ శిద్దా భరత్, రాగ చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక, ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ రఘు బాబు, ట్రైనర్లు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# దుకాణాల్లోనూ జోరుగా మద్యం విక్రయాలు

- ప్రతిచోటా నాలుగైదు బెల్టుషాపులు
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలో బెల్టు షాపు దందా మూడు బాటిల్లు ఆరు కాసులుగా తయారైంది. అధికారుల అండదండలతో రెచ్చిపోతున్న మద్యం మాఫియా గల్లి గల్లి కో బెల్ట్ షాప్ ఏర్పాటు చేసింది. మంచినీళ్లు దొరకని షాపులు ఉన్నాయంటే అతిశయోక్తి లేదు కానీ మద్యం దొరకని చోటంటూ లేకపోవడం గమనార్హం. కిరాణా షాపుల్లోనూ నిత్యవసర సరుకుల మాదిరిగా మద్యం అమ్మకాలు కొన సాగిస్తున్నారు. బెల్ట్ షాపుల్లో 24 గంటలు అందుబాటులో ఉంటుంది. మద్యం టార్గెట్లు చేరుకునేందుకు బెల్ట్ షాపులను ఏర్పాటు చేయిస్తూ అక్రమంగా మద్యం అమ్మకాలు సాగించేలా వైన్ షాపుల నిర్వాకులే ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. మండల పరిధిలోని 72 గ్రామాలలో ఎక్కడ చూసినా ప్రతి వాడలో తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు మద్యం దొరకదు అనే తరహాలో ఉన్నాయి. రోడ్డుకు ఆనుకొని దుకాణాలలో రెస్టారెంట్ లాగా కూర్చుని మద్యం సేవిస్తుండడంతో ఆ వైపు మహిళలు వెళ్లేందుకు నాన అగచాట్లు పడుతున్నారు. అధికారుల అండదండలతో ప్రతి గ్రామంలో నాలుగు నుంచి ఐదు బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి అదనంగా రూ.50 రూపాయలు వసూలు చేస్తున్నారు. గ్రామాలలో యదేచ్ఛగా బెల్టు నిర్వహిస్తున్న విషయం అధికారులకు తెలిసినప్పటికీ తమకేమీ సంబంధం లేదు అన్నట్లు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి మండల పరిధిలోని గ్రామాలలో బెల్ట్ షాపులపై దృష్టి సారించి కట్టడి చేయాలని మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు కోరుతున్నారు.

# స్మార్ట్ మీటర్లు రద్దుచేయాలని కోరుతూ నిరసన




నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: స్మార్ట్ మీటర్లు వెంటనే రద్దుచే యాలని కోరుతూ సిపియం ఆధ్వర్యం లో సోమవారం మండలంలోని ఉప్పు గుండూరు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్బంగా సిపియం జిల్లా నాయకులు జె.జయం తిబాబు మాట్లాడుతూ అదానీ కంపెనీ లకు లాభాలు చేకూర్చే విదంగా కేంద్ర ప్రభుత్వం పూనుకుందన్నారు. వాటిని రాష్ట్రప్రభు త్వం స్పీడుగా అమలు చేస్తుందన్నారు. తొలుత చిన్నవ్యాపారులు, చిన్నపరిశ్రమలు దెబ్బతీసే విధంగా స్మార్ట్ మీటర్లు బిగింపునకు పూనుకుం దన్నారు. తద్వార వారికి వేలాది రూపాయలు కరెంట్ బిల్లులు రావడంతో పరిశ్రమలు చిన్న వ్యాపార సంస్థలు చిన్న రైస్‌మిల్లులు కరెంటు బిల్లులు కట్టలేక మూసువేసే పరిస్థితి తలెత్తిందన్నారు. స్మార్ట్ మీటర్లు బిగించిన తరువాత ఒక్కక్కరికి 20 వేల నుండి 45 వేల వరకు బిల్లులు రావడంతో అధికారులు ఒకసారి బిల్లు వచ్చిన తరువాత కట్టవలిసిందేనని సమాధానమిస్తున్నారని చెప్పారు.

**ఆందోళనలో చిన్నవ్యాపారులు, పరిశ్రమలు**

స్మార్ట్ మీటర్లు బిగింపుతో చిన్న వ్యాపార సంస్దలు, చిన్న పరిశ్రమల మైన వెల్డింగ్ షాపులు శనగలు మిల్లులు పిండిమరల వారు డాల్ మిల్లులు, సిమెంట్ ఖార్కాన నడుపు కొనే వారు, చిన్న రైస్ మిల్లులవారు వేలాది రూపాయలు వచ్చిన బిల్లులు చూసి కట్టలేక సంస్దలు మూసి వేసే పరిస్దితి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. శనగల మిల్లు నడుపుకొనే కోడూరి సురేష్‌కు గతంలో నాలుగు వేలు బిల్లు వస్తే స్మార్ట్ మీటర్ల ద్వార రూ.43 వేలు బిల్లు వచ్చిందని తెలిపారు. అదేవిధంగా చిన్న రైస్ మిల్లు నడిపుకొనే పావులూరి ప్రశాంత్ గతంలో రూ.10 వేలు వస్తే ప్రస్తుతం 20 వేలు బిల్లు వచ్చిందన్నారు. వెంటనే ప్రభుత్వం పునరాలోచించి స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయం మానుకోవాలని లేనిచో ప్రజాగ్రహనికి గురికాగ తప్పదని హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండలకార్యదర్శి టి.శ్రీకాంత్, మాదాసు నాగేశ్వరరావు, పెంట్యాల శ్రీనివాసరావు, ఎన్.రామారావు, యు.వెంకటేశ్వర్లు, పాలపర్తి బాబు, పెంట్యాల శ్రీను, కమలాకర్, పిన్నింటి నాగేశ్వరరావు,జి బసవపున్నయ్య, తెలగతోటి సుబ్బయ్య, పి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 25న ఆకాశంలో అద్భుతం.. అస్సలు మిస్ కావొద్దు



ఆకాశంలో అద్భుత దృశ్యం కనువిందు చేయనుందని ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ నెల 25న తెల్లవారుజామున 4 గంటల నుంచి 5 గంటల మధ్య ఈ అద్భుతం చోటుచేసుకోనుందట. శుక్రుడు, శని గ్రహాలు చంద్రుడికి చేరువగా రావ డంతో ఆకాశంలో స్మైలీ ఇమేజ్ ఏర్పడనుందని తెలిపారు. సూర్యోద యానికి ముందు మాత్రమే ఈ ఖగోళ అద్భుతాన్ని వీక్షించవచ్చని నాసా వెల్లడించింది. శుక్రుడు, శని గ్రహాలు ప్రకాశవంతంగా మెరుస్తాయని, దీంతో ఎలాంటి పరికరాల అవసరం లేకుండా నేరుగానే ఈ అద్భుతాన్ని వీక్షించవచ్చని చెప్పారు. టెలిస్కోప్, బైనాక్యులర్లతో చూస్తే మరింత క్లారిటీగా కనిపిస్తుందని శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఈ అద్భుత దృశ్యాన్ని హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్, గండిపేట సరస్సు, షామీర్ పేట, వరంగల్‌లో పాకాల సరస్సు లేదా భద్రకాళి ఆలయం ప్రాంతంలో వీక్షించవచ్చని అధికారులు చెబుతున్నారు. ఏపీలో అయితే ప్రకాశం బ్యారేజీ, భవానీ ఐలాండ్, కొండపల్లి అటవీ ప్రదేశాల వద్ద ఈ అద్భుతాన్ని చూడొచ్చని చెప్పారు. ఆర్ కె బీచ్, డాల్ఫిన్ నోస్ వ్యూ పాయింట్ వద్ద, తిరుపతిలో కొండ వ్యూ పాయింట్, చంద్రగిరి కోట సమీపంలోనూ చూడవచ్చన్నారు.

## బెట్టింగ్,మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దు: పట్టణ సీఐ రాంబాబు



బాపట్ల, మేజర్‌న్యూస్: యువత ఆన్లైన్ బెట్టింగ్, క్రికెట్ బెట్టింగ్,గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువత బానిసై ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పట్టణ సిఐ రాంబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఎక్కువగా ఆన్లైన్ బెట్టింగ్ లకు పాల్పడుతూ ఈజీగా డబ్బులు వస్తాయనే అశతో లక్షల రూపాయలను బెట్టింగ్ లో పోగోట్టుకోంటున్నారు.అలాంటి పరిస్థితి మన బాపట్లలో రాకూడదని దీనికి ప్రతి ఒక్కరూ కంకణ బద్దుడై వుండాల న్నారు.అలాగే సిటీ కల్చర్ లో గంజాయి కు యువత ఎక్కువగా బానిసై అనేక వ్యాధులకు గురవుతూ ప్రాణాలను తీసుకుంటున్నారు. అలాంటి సంఘటనలు జరగకుండా ఉండటానికి ప్రతి ఒక్కరూ సహాకరించా లన్నారు.ముఖ్యంగా తల్లితంద్రులు వారి పిల్లలు స్మార్ట్ మొబైల్ ద్వారా ఏమేమి చేస్తున్నారో వారిపై నిఘా వుంచి ఇలా బెట్టింగ్ ఇతర మాదకద్ర వ్యాల వ్యసనానికి పాల్పడితే అలాంటి వారిపై పోలిసులకు పిర్యాదు చేస్తే వారికి కౌన్సింగ్ ఇచ్చి వారికి వాటి గురించి అవగాహన కల్పిస్తామన్నారు.

## పేస్‌లో రాస్బెర్రీ పై-4, మెషిన్ లెర్నింగ్,స్మార్ట్ ఐ.ఓ.టి అప్లికేషన్ల అభివృద్ధిపై వర్క్‌షాప్



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కాలేజీలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో బి.టెక్ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు 'రాస్బెర్రీ పై-4, మెషిన్ లెర్నింగ్ ఉపయోగించి స్మార్ట్ ఐ.ఓ.టి అప్లికేషన్ల అభివృద్ధి' మీద వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా ట్రిపుల్ ఐటి ఒంగోలు ట్రిపుల్-ఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ జీ జయరాజు హాజరయ్యారు. ఆయన తన ప్రసంగంలో రాస్బెర్రీ పై-4, మెషిన్ లెర్నింగ్ ఉపయోగించి స్మార్ట్ ఐ.ఓ.టి అప్లికేషన్ల అభివృద్ధి వాటిలో వచ్చిన కొత్త మార్పులను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ కోర్ రంగంలో ఐ.ఓ.టి అప్లికేషన్ల అభివృద్ధి చాలా ఎక్కువగా ఉంటుందని దాని మీద అవగాహన పొందాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్. జి.వి.కె మూర్తి మాట్లాడుతూ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జరిగే ప్రతీ వర్క్‌షాప్‌కు విద్యార్థులు హాజరవ్వడం వలన కొత్త అంశాలు గురించి అవగాహన పొందుకుంటారని, ఎంతో ఉపయోగదాయకమని పేర్కొన్నారు. డీన్ అకాడమిక్స్ డాక్టర్ సివి సుబ్బారావు, డీన్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ఆర్.వీరాంజనేయులు, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కే.రూప అక్కేష్, కాలేజీ మేనేజ్మెంట్ మద్దిశెట్టి కళ్యాణ్ కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్-ఈ విభాగాధిపతి, కన్వీనర్ బి. నాగరాజు, కో-ఆర్డినేటర్ జగదీశ్వర్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పైప్ లైన్ లీకు వృధాగా పోతున్న తాగునీరు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఎన్.ఎ.పి పైప్ లైన్‌కు లీక్‌లు ఏర్పడటంతో తాగు నీరు వృధాగా పోతుంది. ముండ్లమూరు, వేంపాడు గ్రామాల మధ్య గల చిలకలేరు వాగులో ఎన్.ఎ.పి పైప్ లైన్‌కు లీక్‌లు ఏర్పడాయి. దీనితో తాగు నీరు వృధాగా పోతుంది. వేంపాడు పోలవరం, శంకరాపురం గ్రామాలకు తాగు నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అసలే వేసవి కాలం మంచి నీరు సరిగా రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు లీక్‌లతో సక్రమంగా నీళ్లు రావటం లేదని ప్రజలు అంటున్నారు.



## మండలంలో టిడిపి గ్రామ కమిటీల ఎన్నికలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం అధిష్ఠానం పిలుపుమేరకు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల ప్రకారం తెలుగుదేశం సంస్థాగత ఎన్నికల్లో భాగంగా సోమవారం మండలంలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య ఆధ్వర్యంలో వెంగనగుంట, పెదగోగులపల్లె, కె.అగ్రహారం, రెడ్డిగారికొత్తపల్లె, పుల్లగూరపల్లె గ్రామకమిటీల అధ్యక్షులు, బూత్‌కమిటీ కన్వీనర్లను నియమించారు. ఈసందర్భంగా పెదగోగులపల్లె గ్రామకమిటీ అధ్యక్షుడుగా పునుగుపాటి రవికుమార్, వెంగనగుంట గ్రామానికి కొండిబోయిన శ్రీరాములు, కె.అగ్రహారం గ్రామానికి యడవల్లి సుబ్బయ్య, రెడ్డిగారికొత్తపల్లె గ్రామానికి చావా జయరాములు, పుల్లగూరపల్లె గ్రామానికి తోట శ్రీరాములును ఏకగ్రీవంగా నియమించినట్లు మండల టిడిపి అధ్యక్షుడు వెంగయ్య తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో తెలుగుదేశం అభివృద్ధికి కృషిచేయాలని అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీవిజయాలు వచ్చేలా అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, కమిటీ ప్రతినిధులు కృషిచేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో బి.వెంగయ్య, యన్.సి.మాల కొండయ్య, పునుగుపాటి రవికుమార్, బత్తుల వెంకటాద్రి, చావా సుబ్బయ్య, కె.ప్రసాద్, ఓం శివయ్య, కాశయ్య, శేఖర్, వి.వెంకటనారాయణ, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో 23వ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టి.శ్రీకాంత్, డిఆర్‌డిఓ సీనియర్ సైంటిస్ట్, జార్జి ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్సిసి నిర్వహించిన గౌరవ వందనాన్ని అయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన 2021 అడ్మిటెడ్ బ్యాచ్‌కి గ్రాడ్యుయేట్ పత్రాలు అందజేశారు. ముఖ్య అతిథి టీ.శ్రీకాంత్‌కి నోట్ అడ్రస్‌లో మాట్లాడుతూ బీటెక్ అనేది భవిష్యత్తు జీవన ప్రగతికి మూలమని మార్కులు క్రమశిక్షణ అలవాట్లు, కష్టపడే తత్వం సహజ లక్షణాలు, ఫార్చ్యూన్ అనేవి విజయానికి 5 మూల స్తంభాలు అని, క్రమశిక్షణ అనేది మానసిక ధైర్యాన్నిస్తుందని ప్రతి విద్యార్థి నువ్వేం చేయాలనుకుంటున్నావో దానిని ప్లాన్ చేసుకోవాలని విద్యార్థులకు తద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకునే అవకాశం ఉందని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రాజబాబు, డీన్ అకడమిక్స్ డాక్టర్ ఎం.మస్తానయ్య, వివిధ విభాగాధిపతులు, అకడమిక్ కౌన్సిల్ పాల్గొన్నారు.

## ముండ్లమూరు ఏపిఓగా వెంకటరావు



ముండ్లమూరు మేజర్ న్యూస్. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ అభివృద్ధి పథకం ఎ.పి.ఓగా వెంకటరావు సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. వెంకటరావు పొదిలి నుండి ముండ్లమూరు బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న నాగరాజు మార్కాపురంకు బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏపీఓను ఫీల్డ్ అసిస్టెంట్, కార్యాలయం సిబ్బంది కలసి అభినందనలు తెలిపారు.

## కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు

### గుంటూరు న్యాయవాది కృష్ణపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



గిద్దలూరు,మేజర్‌న్యూస్:గుంటూరు బార్ అసోసియేషన్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న దోన్వాన్ కృష్ణను గుర్రాల సుధాకర్ అనే వ్యక్తి భరణం, కేసులో న్యాయవాదిగా నియమించుకున్నాడు. అయితే 17.04.2025న గురువారం హాజరై గిద్దలూరు కోర్టులో పనిచేసుకొని బయటకు వెళుతుండగా గుర్రాల వసంతకుమారి, జోసఫ్ ప్రభాకర్, జయమ్మ, శ్యామ్ కుమార్ మరో ముగ్గురు వ్యక్తులు అటకాయించి లాయర్ కృష్ణను నాన్న భూతుమాటలు అతనిపై మరియు గుర్రాల సుధాకర్, గుర్రాల పోలయ్యలపై దాడి చేశారు. అతను వారి బారి నుండి తప్పించుకొని కోర్టులో పరిగెత్తుకుంటూ వచ్చాడు. ఈ విషయం బార్ అసోసియేషన్‌కు తెలియ చేయగా గిద్దలూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. టౌన్ సీఐ సురేష్‌కు అనేక సార్లు ఫోన్ చేసిన కనీసం ఫోన్ తీసి మాట్లాడక పోవడం ఆశ్చర్య కరమైన విషయం. వాట్స్ అప్‌లో కంప్లైంట్ పెట్టిన మూడు రోజులు కావస్తున్నా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాలుగుళ్ల నాగ శేషసాయన రెడ్డి మాట్లాడుతూ కాక్షిదారుల హక్కుల కోసం న్యాయవాదులు కేసులు చేస్తుంటే వారి పైన దాడి చెయ్యడం అమానవీయం అని, ఈ మధ్య కాలంలో న్యాయవాదులపైన జరుగుతున్నా దాడులను ఖండించారు. గుంటూరు న్యాయవాది దోన్వాన్ కృష్ణ ఇచ్చిన ఫిర్యాదుపై దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసేంతవరకు విధులు బహిష్కరిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ చల్లగాలి పోలయ్య, సీనియర్ న్యాయవాదులు తురగా అంజనీకుమార్, మొఘల్ హాజేరాంబి, యస్.వి.చలపతి రావు, ఆనంద్, కటారు పోలిరెడ్డి ముత్తుమూల రంగారెడ్డి, తిరుమల ప్రసాద్, గిరి, బొడ్డు ప్రకాష్, దూదేకుల సిద్దయ్య, ఎమ్మె రైడర్ బాబు, సంధ్యారాణి, ఫజిల్, అదిల్, వలసాని సుధీర్, బిలావత్ రాజకుమార్ నాయక్, వర్ర బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్రప్రదేశ్ రథసారథి చంద్రబాబు నాయుడు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజల సంక్షేమానికి రాష్ట్రాభివృద్ధికి నిరంతరం పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పలువురు టిడిపి నాయకులు అన్నారు.ఆదివారం రాత్రి బెంగుళూరు నగరంలో రాష్ట్రాభివృద్ధి ప్రధాత, టిడిపి జాతీయ అధ్యక్షులు,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు మండలానికి చెందిన టీడీపీ నాయకులు సమ్మన రమణయ్య, సమ్మన తిరుపతి అధ్వర్యంలో బెంగుళూరు బెల్లందూర్ ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల రామకృష్ణ, మోహననాయుడు, వేణుగోపాల్, వంశీరెడ్డి, శంకరరెడ్డి, సుధాకర్, సురేష్ రెడ్డి, చిరంజీవి, కృష్ణమూర్తి, సుబ్బారెడ్డి, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

## దర్శిలో రోడ్డు విస్తరణ పనులు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో రోడ్డు విస్తరణ పనులను అధికారులు సోమవారం చేపట్టారు. మున్సిపల్, రెవిన్యూ, ఆర్ అండ్ బి అధికారులు సర్వే నిర్వహించారు. గడియార స్థంభం సెంటర్ లో సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రావణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహేష్, ఆర్. అండ్ బి అధికారులు పాల్గొన్నారు. ఎస్ఐ యం.మురళీ శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

## గార్లపేట రోడ్డులో మద్యంషాపు వద్దంటూ నిరసన



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని గార్లపేట రోడ్డులో మద్యం షాపు ఏర్పాటు చేయడానికి వీలు లేదంటూ సోమవారం ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం తాసిల్దార్ ఏ.రవిశంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐద్వా జిల్లా కార్యదర్శి కె.రమాదేవి మాట్లాడుతూ పేదలు నివసించే, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాలు ఉండే చోట మద్యం షాపు ఏర్పాటు చేయడం దారుణం అన్నారు. ఈ ప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటు చేయడం వల్ల పేద ప్రజల జీవనం దెబ్బతింటుందని, మహిళలపై దాడులు హింసలు పెరుగుతాయని అన్నారు. విద్యార్థులు, ఉద్యోగులుకు, మహిళలకు ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు. మద్యపానం నిషేధం చేయాల్సిన ప్రభుత్వం మద్యం షాపులను ఇష్టారీతిగా పెట్టడం దారుణం అన్నారు. మద్యం షాపు ఏర్పాటును ఉపసంహరించుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే బషీర, ప్రసన్న, సిఐటియు నాయకులు నరేంద్ర, స్థానికులు శ్రీనివాసులు, మల్లయ్య, గంగులు, కిషోర్, బాల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ లైన్



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ముండ్లమూరు విద్యుత్ లైన్ ప్రమాదకరంగా ఉంది. రెడ్డి బజారున రాగిపిండి నాగేశ్వరరెడ్డి ఇంటి సమీపంలో విద్యుత్ తీగలు వేల బడి ఉన్నాయి. చేతి కందే ఎత్తులో విద్యుత్ వైర్‌లు వెళ్లడబడి ఉన్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయందోళనకు గురి అవుతున్నారు. దీనిపై అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోలేదని ప్రజలు అన్నారు. ఉన్నతధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## తప్పిన పెను ప్రమాదం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల పరిషత్ భవన కార్యాలయ సముదాయంలో సోమవారం పెను ప్రమాదం తప్పింది. 108 సిబ్బంది ఉండే భవనంలో విద్యుత్ షార్ట్ సర్క్యుట్ వలన మంటలు చెలరేగాయి.వెంటనే మంటలను అర్పారు. స్టాటర్ బాక్స్ పూర్తిగా కాలిపోయింది. సకాలంలో స్పందించి మంటలను అర్పివేయడం వలన పెను ప్రమాదం తప్పిందని ప్రజలు అన్నారు.

## ఆయుష్ శాఖలో డేటా ఎంట్రీ పోస్టుకు నోటిఫికేషన్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆయూష్ శాఖ ఒంగోలు కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో నోటిఫికేషన్ విడుదల అయ్యింది. డేటా ఎంట్రీ పోస్టును ఆప్కాస్ ద్వారా నియమించుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయుష్ శాఖ రీజనల్ డిప్యూటి డైరెక్టర్ డాక్టర్ పద్మజాతి సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. అర్హులైన అభ్యర్థులు వారి డిగ్రీ సర్టిఫికేట్లు, కంప్యూటర్ సర్వీస్ సర్టిఫికేట్లతో ఒంగోలులోని ఆయుష్ శాఖ కార్యాలయం నందు సంప్రదించి, దరఖాస్తులను అందజేయాలని సూచించారు. మే నెల 1వ తేదీ సాయంత్రం 5 గంటల లోపల దరఖాస్తులను అందజేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 08592-295770 నంబరు సంప్రదించాలని కోరారు.

## కేజీబీవీ పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు మేము నోరు తెరిచి కంప్యూటర్స్ కావాలని అడిగిన వెంటనే పెద్ద మనసుతో కోరమండల్ వారితో మాట్లాడి మా పాఠశాలకు కంప్యూటర్స్ ఇవ్వటానికి సహకరించిన సానికొమ్ము తిరుపతి రెడ్డికి అలాగే అడిగిన వెంటనే మంచి మనసుతో స్పందించి కంప్యూటర్స్ బహుకరించిన కోరమండల్ మేనేజర్‌కి మా హనుమంతునిపాడు కేజీబీ పాఠశాల ప్రిన్సిపల్ అంజమ్మ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని అన్నారు.

